విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily






సంపుటి : 4 | సంచిక :57 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | సోమవారం 20 జూలై 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## పార్లమెంట్ సమావేశాలకు సర్వం సిద్ధం

- 8 బిల్లులతో కేంద్రం రెడీ
- నీట్, అయోధ్య అంశాలపై పోరుకు విపక్షాలు సై
- సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాలు
- సభలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని కోరిన కేంద్రం
- సభలో ప్రవేశపెట్టనున్న ఎనిమిది బిల్లులు




## అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు

- ఎన్‌సీపీకి ఆహ్వానంపై అభ్యంతరం
- స్పీకర్ గుర్తింపు లేదన్న తృణమూల్
- వెబ్‌సైట్‌లో ఇంకా టీఎంసీ సభ్యులే
- రెబల్ ఎంపీల పార్టీపై వివాదం
- ఆహ్వానానికి కృతజ్ఞత తెలిపిన ఎన్‌సీపీఐ



# అమరావతి ఓఆర్ఆర్‌లో మరో కోత



- ఆరు వరుసలతో సొరంగాలు చాలు
- 8 వరుసలొద్దు, 6 వరుసలతో సొరంగాలు చాలంటున్న ఎన్‌హెచ్‌ఏఐ ప్రతిపాదనలు
- మార్చాలని ఎన్‌హెచ్‌ఏఐ ఆదేశాలు
- నిర్మాణ వ్యయం తగ్గింపే కానీ భవిష్యత్ అవసరాలు పట్టని వైనం

**అమరావతి**

అమరావతి ప్రాంతానికి కీలకం కానున్న అమరావతి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) డీపీఆర్?లో మరో కోత విధించారు. ఎనిమిది లైన్ల రహదారి నిర్మాణానికి వీలుగా సొరంగాలు నిర్మించేలా ప్రతిపాదనలు పంపిచగా ఆరు వరుసల రహదారికే వాటిని పరిమితం చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఐ) నుంచి ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు ఎన్‌హెచ్ఐ అధికారులు ప్రతిపాదనల్లో మార్పులు చేస్తున్నారు. దీనివల్ల భవిష్యత్‌లో ఓఆర్ఆర్ విస్తరించాలంటే సొరంగాలను విస్తరించడం సాధ్యం కాదని తెలిసినా దీనిని పరిగణనలోకి తీసుకోవడం లేదు. అమరావతి ఓఆర్ఆర్‌ను 189.4 కిలోమీటర్ల మేర 6 వరుసలుగా నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం గంగినేని వద్ద అటవీ ప్రాంతంలో 2.78 కిలోమీటర్లు 1.69 కిలోమీటర్లలతో, గుంటూరు జిల్లా పేరేచెర్ల అటవీ ప్రాంతంలో 0.51 కిలోమీటర్లతో కలిపి మొత్తం 4.98 కిలోమీటర్ల మేర మూడు సొరంగాలు నిర్మించనున్నారు. ఒక్కో చోట వెళ్లే వాహనాలకు ఒకటి, వివరాలు 2లో..



### పోలవరం ప్రాజెక్టు పూర్తికి

## 43 అంశాలతో చెక్ లిస్ట్

- పోలవరంలో ప్రధాన డ్యాం నిర్మాణం అత్యంత కీలకం
- ఈ నెలాఖరుకు 23 మీటర్ల ఎత్తుకు పూర్తి
- 53 మీటర్ల వరకు 8 నెలల్లో పూర్తిచేయాలి
- వీటిలో గ్యాప్ 1, గ్యాప్ 2 డ్యాంల నిర్మాణం పూర్తిచేయడమే అన్నింటికన్నా ముఖ్యమైన లక్ష్యం

## ఆంధ్రప్రదేశ్‌లో మరో బంగారు గని




- 'రామగిరి' గోల్డ్ మైన్‌పై ప్రభుత్వం ఫోకస్
- రామగిరి బంగారు గనుల పునరుద్ధరణపై ప్రభుత్వం ఫోకస్
- ఇటీవల జీఎస్ఐతో సర్వే చేయించిన యంత్రాంగం
- రామగిరిలో టన్ను మట్టికి 3.6 గ్రాముల బంగారం చేయొచ్చని నివేదిక

**అమరావతి**

కరవు సీమ స్వర్ణ సీమగా మారుతోంది. నిన్న మొన్నటి వరకు జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ పేరు మార్మోగగా ఇప్పుడు రామగిరి బంగారు గనులు రారమంటున్నాయి! ఈ ఆర్‌జీఎఫ్ కొత్తగా పుట్టుకొచ్చినదేమీ కాదు. దీని చరిత్ర వందేళ్ల నాటిది! నిత్యం కార్మికులతో కళకళలాడుతూ పెద్ద ఎత్తున పసిడి ఉత్పత్తితో ఆ ప్రాంతమంతా ధగధగలాడేది. అంతటి ప్రాముఖ్యత ఉన్న బంగారు గనులు మూతపడటంతో స్వర్ణయుగం ముగిసిందని ప్రజలు భావించారు. కానీ ఇప్పుడే అసలు సిసలైన సువర్ణాధ్యాయం మొదలైందంటూ ప్రభుత్వం చెబుతోంది. వివరాలు 2లో..



## చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి

- తొలిసారిగా మాల్డోవా, నార్త్ మాసిడోనియాకు!
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు దేశాల పర్యటనకు శ్రీకారం
- తొలిసారిగా మాల్డోవా, నార్త్ మెసిడోనియాకు వెళ్లనున్న భారత రాష్ట్రపతి
- మూడు దశాబ్దాల తర్వాత రొమేనియాలో ముర్ము పర్యటన
- వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అజెండాగా ఈ చారిత్రక యాత్ర

# అభివృద్ధి చేస్తున్నారా? స్కామ్ చేస్తున్నారా?

- ఇది రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టటమే
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి
- సాధారణంగా పోర్టుల ఆధారిత అభివృద్ధి, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అపార అవకాశాలు ఇస్తుంది
- బీపీసీఎల్ ప్లాంట్ పోర్టుకు సమీపంలోనే 9-12 ఎంఎంటీపీఏ శుద్ధి సామర్థ్యంతో, రూ.లక్ష కోట్లకు పైగా అంచనా పెట్టుబడితో ఏర్పడుతోంది
- ముడి చమురును దిగుమతి చేసుకునే పనిలో పోర్టు లోతైన జల సామర్థ్యాన్ని ఇది వినియోగించుకోనుంది.



**తాడేపల్లి**

రామాయపట్నం పోర్టు ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ చేయటం ద్వారా పోర్టును అభివృద్ధి చేస్తున్నారా? స్కాం చేస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. ఇది రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టటమేనంటూ ధ్వజమెత్తారు. ఈ మేరకు ట్వీట్ చేశారు వైఎస్ జగన్. సాధారణంగా పోర్టుల ఆధారిత అభివృద్ధి, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అపార అవకాశాలు ఇస్తుందని చెప్పారు. ఈ అవగాహనతోనే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట వద్ద 3 పోర్టుల అభివృద్ధిలో ప్రశంసనీయ పురోగతి సాధించిందని తెలిపారు. ఈ 3 పోర్టులకు భూసేకరణ, చట్టపరమైన అనుమతులు, వివరాలు 2లో..

# పోలవరం ప్రాజెక్టు పూర్తికి 43 అంశాలతో చెక్ లిస్ట్

పోలవరం ప్రాజెక్టును 2027 మార్చికి పూర్తిచేసే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే అధికారులు సూక్ష్మస్థాయి ప్రణాళిక సిద్ధం చేశారు. ఇందులో భాగంగా మొత్తం 43 అంశాలను గుర్తించారు. వీటి పూర్తికి ఇంకా 8 నెలలే గడువుంది. వీటిలో ప్రధాన డ్యాం గ్యాప్ 1, గ్యాప్ 2 పూర్తిచేయడంలో ఇంకా వివిధ దశలు ఉన్నాయి. డిజైన్లు, అవసరమైన మెటీరియల్ సమీకరణ, స్పిల్ వే సుందరీకరణ, ఎడమ, కుడి కాలువలతో అనుసంధాన పనులు, పోలవరం స్పిల్ వేకు సమాంతరంగా ఎడమ, కుడి గట్టులను కలిపేలా ఐకానిక్ వంతెన, కేబుల్ వంతెన నిర్మించాలి.

దీంతోపాటు కుడి, ఎడమ కాలువల అనుసంధాన పనులు, ఆ రెండు కాలువల్లో మిగిలి ఉన్న పనులు సహా మొత్తం 43 అంశాలను సూక్ష్మ ప్రణాళికలో పొందుపరిచారు. ప్రధాన డ్యాంలో డిజైన్ల పెండింగ్ అంశాల నుంచి అన్నింటికీ స్థానం కల్పించారు. ఇందులో ప్రధాన డ్యాంతో పాటు అనుబంధ పనుల ప్రణాళిక ఈ విధంగా ఉంది.

వీటిలో గ్యాప్ 1, గ్యాప్ 2 డ్యాంల నిర్మాణం పూర్తిచేయడమే అన్నింటికన్నా ముఖ్యమైన లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్యాప్ 2 డ్యాంలో కుడి డ్యాం అబెట్‌మెంట్ పనులకు డిజైన్లు సమర్పించారు. జులై నెలాఖరుకు వీటికి అనుమతులు వస్తాయని భావిస్తున్నారు. ఇదే డ్యాంకు సంబంధించి ప్రస్తుతం ం23.32 మీటర్ల స్థాయి వరకే అనుమతులు లభించాయి. ఆపైన ం53.32 మీటర్ల వరకు డిజైన్లను కేంద్ర జలసంఘానికి సమర్పించారు. ఈ నెలలో వీటి అనుమతులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

మరోవైపు గ్యాప్ 2 ప్రధాన డ్యాంలో 80 మీటర్ల చైనేజీ నుంచి 1450 మీటర్ల చైనేజీ వరకు పనుల తీరుపై అధికారులు సంతృప్తిగా ఉన్నారు. ప్రస్తుతం ం17 మీటర్ల స్థాయి నుంచి ం23.32 మీటర్ల ఎత్తు వరకు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. జులై నెలాఖరుకు గ్యాప్ 2 డ్యాం మొత్తం ఈ స్థాయికి తీసుకొచ్చి ం53.32 మీటర్ల ఎత్తుకు పనులు మొదలు పెట్టాలి. ం23 మీటర్ల స్థాయికి పనులు పూర్తయితే గోదావరి సీపేజీ నీటి నుంచి కూడా పనులకు ఇబ్బంది లేకుండా మిగిలిన పై భాగం సులభంగా చేసుకోవచ్చనేది



ఉద్దేశం. గ్యాప్ 1 డ్యాం నిర్మాణం ం33 మీటర్ల వరకు పూర్తయింది. ఆ పై నుంచి ం53.32 మీటర్ల వరకు పనులు చేపట్టారు. ఇది 2027 మార్చి నాటికి పూర్తిచేయాలనేది లక్ష్యం. మరోవైపు ప్రధాన డ్యాం గ్యాప్ 1, 2 పూర్తిచేసేందుకు ఇంకా మెటీరియల్ అవసరం. అంటే 8.75 లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టి మొత్తమ్మీద అవసరం అనుకుంటే ఇప్పటివరకు 2.66 లక్షల క్యూబిక్ మీటర్లు వినియోగించారు. 2.54 లక్షల క్యూబిక్ మీటర్లు డ్యాం వద్ద సిద్ధంగా ఉంది. కావాల్సిన మట్టిలో జులై నెలాఖరుకు మరో 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి సమీకరిస్తారు. 2027 జనవరి నాటికి 2.05 లక్షల క్యూబిక్ మీటర్లు సిద్ధం చేయనున్నారు. 49.20 లక్షల క్యూబిక్ మీటర్ల రాయి అవసరం. ఇప్పటివరకు 8.70 లక్షల క్యూబిక్ మీటర్లు వినియోగించారు. 13.10 లక్షల క్యూబిక్ మీటర్లు డ్యాం క్షేత్రం వద్ద సిద్ధంగా ఉంది. 2026 డిసెంబర్ నాటికి దశలవారీగా మిగిలిన రాయి కూడా సమీకరిస్తారు.

### గేట్ల ఆపరేషన్ షెడ్యూల్

పోలవరం ప్రాజెక్టు ప్రారంభించే సమయానికి గేట్ల ఆపరేషన్ షెడ్యూల్ సిద్ధంగా ఉంచుకోవాలి. ఐఐటీ రూర్కీ నిపుణులు ఈ ప్రణాళికను ప్రిపేర్ చేస్తున్నారు. 2026 డిసెంబర్‌కు సిద్ధం చేయాలనేది లక్ష్యం. మరోవైపు గ్యాంట్రీ, గేట్లకు సంబంధించి పెండింగ్ పనులు కొనసాగుతున్నాయి. ఈ సంవత్సరం చివరికి పూర్తిచేస్తారు. గేట్ల నిర్వహణకు స్కాడా వ్యవస్థతో పాటు కంట్రోల్ రూం ఏర్పాటు పనులూ సాగుతున్నాయి. అప్రోచ్ ఛానల్?, స్పిల్ ఛానల్ పెండింగ్ పనులతో పాటు పైడిపాక కొండవద్ద గ్యాప్‌ను పూడ్చేయాలని భావిస్తున్నారు. ఈ అంశం పోలవరం ప్రాజెక్టు అథారిటీ పరిశీలనలో ఉంది.

# ఆంధ్రప్రదేశ్‌లో మరో బంగారు గని

-మొదటిపేజీ తరువాయి

బంగారు గనులను మళ్లీ తెరిపించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చకచకా అడుగులు వేస్తోంది. పేరుకు తగ్గట్లుగానే అనంతపురం - కర్నూలు సరిహద్దుల్లో వజ్రాలు పుడుతుంటాయి. అందుకే వానాకాలం రాగానే స్థానికులు వజ్రాల వేట సాగిస్తుంటారు. అయితే డైమండ్స్ లభ్యమయ్యే ప్రాంతంలోనే బంగారు గనులు ఉండటం విశేషం. మనమూ ఓసారి రామగిరి బంగారు గనులకు వెళ్లి చరిత్రను తెలుసుకుందాం రండి! అప్పట్లో అనంతపురం జిల్లా కాగా ఇప్పుడు శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోకి వచ్చింది. ఆర్?జీఎఫ్?లో బ్రిటిష్ కాలంలోనే తవ్వకాలు మొదలయ్యాయి. తెల్లదొరలు దేశాన్ని విడిచి వెళ్లిపోయాక కొన్నేళ్లపాటు రామగిరి బంగారు గనులు మూతపడ్డాయి. ఆ తర్వాత 1973 మార్చి 15న భారత్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంస్థకు ప్రభుత్వం 461 ఎకరాల భూములను మైనింగ్ లీజ్‌కు ఇచ్చింది. బీజీఎమ్?ఎల్? 2001 వరకు రామగిరిలో భారీగా పసిడి ఉత్పత్తి చేసింది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించి వారి బతుకులు బంగారమయ్యాయి.

### ఇదీ రామగిరి బంగారం కథ

కట్ చేస్తే సీన్ మారిపోయింది. భారీ యంత్రాలతో కార్మికులతో కళకళలాడిన ప్రాంతం ఒక్కసారిగా వెలవెలబోయింది. దీనికి కారణమేంటో తెలుసా? గోల్డ్ ఉత్పత్తి వ్యయం పెరగడమే. అవును, అప్పట్లో గ్రాము బంగారు రూ. 4,800 ఉండేది. అయితే దాన్ని వెలికితీసేందుకు రూ. 10 వేలకు పైగా ఖర్చయ్యేది. ఆ నష్టాన్ని భరించలేకే బీజీఎమ్?ఎల్ 2001లో రామగిరి గనులు మూసివేసింది. పరిశ్రమ మూతపడ్డాక కార్మికుల జీవితాలు తలకిందులయ్యాయి. ఉద్యోగాలు లేకపోయినా రామగిరిని వదల్లేకపోయారు! గనులను మూసేసిన బీజీఎమ్?ఎల్ సంస్థ యంత్రాలను, అప్పటివరకు తవ్విన టన్నుల కొద్దీ మట్టిని అలాగే వదిలేసింది. అక్కడ మిగిలిన మట్టి దిబ్బలనే కార్మికులు జీవనోపాధిగా మార్చుకున్నారు. ఎంతో కష్టపడి కడిగి బంగారం తీసి వాటినే అమ్ముకుంటూ బతుకు బండిని లాగుతున్నారు.



### జేబులు నింపుకున్నారన్న విమర్శలు

ఇక్కడ ఉన్న యంత్రాలపై, విలువైన మట్టిపై వైఎస్సార్సీపీ నాయకుల కన్నుపడింది. గత జగన్ సర్కార్ తుక్కును విక్రయించడానికి వేలం నిర్వహించింది. ఇదే అదనుగా స్థానిక వైఎస్సార్సీపీ నేతలు తమ వారిని రంగంలోకి దించారు. యంత్రాలతో పాటు వెయ్యికి పైగా టిప్పర్ల మట్టిని తరలించుకుపోయి జేబులు నింపుకున్నారన్న విమర్శలున్నాయి. రామగిరి బంగారు గనులను పునరుద్ధరించి స్థానికులకు ఉపాధి కల్పించాలంటూ స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత 15 ఏళ్లుగా కృషి చేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వానికీ అభ్యర్థించారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన అక్రమాలపైనా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఈ క్రమంలో నిక్షేపాలను వెలికి తీసి ఖనిజాభివృద్ధి చేయాలని భావిస్తున్న కూటమి ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఇప్పటికే కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారు ఉత్పత్తి విస్తరణను ప్రారంభించగా ఇప్పుడు రామగిరి బంగారు గనులపై ఫోకస్ పెట్టింది. జీఎస్?ఐతో సర్వే చేయించింది. జొన్నగిరిలో ప్రస్తుతం టన్నుకు ఒక గ్రాము బంగారం మాత్రమే వస్తుండగా రామగిరిలోని 5 వేల ఎకరాల్లో టన్ను మట్టికి 3.6 గ్రాముల బంగారం ఉన్నట్టు నివేదిక ఇచ్చింది. ఇటీవల మంత్రి కొల్లు రవీంద్ర కూటమి నాయకులతో కలిసి రామగిరిలో బంగారు గనులను పరిశీలించారు. ఆర్‌జీఎఫ్‌లో బంగారం ఉత్పత్తి కోసం టెండర్లు నిర్వహించడానికి సర్వం సిద్ధం చేసినట్లు ప్రకటించారు.

# జనసేన విస్తరణకు పక్కా ప్లాన్
## బూత్ కమిటీలతో రెడీ అవుతున్న కేడర్

**కాకినాడ :** జనసేన పార్టీని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలనే వ్యూహానికి పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పదును పెడుతున్నారు. ఇందులో భాగంగా పార్టీని పోలింగు బూతు స్థాయిలో బలపేతం చేయాలనే నిర్ణయానికి వచ్చారని అంటున్నారు. 2014లో పార్టీ ప్రారంభించిన నుంచి జనసేనాని సెంట్రిక్ గానే పార్టీ కార్యకలాపాలు నడిచాయి. మధ్యలో కొందరు కార్యకర్తలు పార్టీలో చేరిన క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణపై ఇప్పటివరకు ఫోకస్ చేయలేదు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి ఆదరణ ఉన్నప్పటికీ పోలింగు బూతు స్థాయిలో ఓటర్లను సమన్వయం చేసే కేడర్ లేక జనసేన బలం కొంతవరకే పరిమితం అన్న అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరికొద్ది రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జనసేన పార్టీకి పోలింగు బూతు లెవల్ లో కమిటీలు వేయాలని పవన్ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో వాటా పొందుతోంది. స్థానిక ఎన్నికల్లో కూడా జనసేనకు ప్రాతినిధ్యం పెరగాలని, క్షేత్రస్థాయి కార్యకర్తలకు స్థానికంగా గౌరవం దక్కాలంటే స్థానిక ఎన్నికల్లో గెలవడం అత్యావసరమని జనసేనాని భావిస్తున్నారని అంటున్నారు. దీంతో ఇటీవల పార్టీలో చేరికల కమిటీని నియమించడంతోపాటు పార్టీలో తొలి నుంచి కష్టపడిన కార్యకర్తలను గుర్తించేందుకు మరో కమిటీని నియమించారు. ఈ విధంగా పార్టీని బలోపేతం చేయడానికి పవన్ దశలవారీగా చర్యలు తీసుకుంటుండటం రాజకీయంగా చర్చనీయాంశం అవుతోంది. జనసేన పార్టీ స్థాపించి ఇప్పటికి 12 ఏళ్లు అవుతోంది. ఈ పుష్కర కాలంలో పార్టీ విస్తరణపై పవన్ ఎప్పుడు ఇంతలా దృష్టి పెట్టలేదని అంటున్నారు. దీంతో వచ్చే మూడు నెలలో జనసేన పార్టీ భవిష్యత్తు కీలక మలుపు తీసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇంకా మరో మూడేళ్లు పదవీ కాలం ఉండటం, స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉండే అంచనాలు వ్యక్తమవుతుండటంతో జనసేనాని వ్యూహం సత్ఫలితాలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారుఈ నేపథ్యంలో జనసేన కేడర్ లో జోష్ కనిపిస్తోంది. అదే సమయంలో ఇతర పార్టీల నుంచి పదవుల ఆశతో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు జనసేనలో చేరే అవకాశం ఉందని అంటున్నారు. మొత్తంగా జనసేనాని వ్యూహానికి తగినట్లు పార్టీని రాష్ట్రంలో 175 నియోజకవర్గాలకు విస్తరించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. స్థానిక ఎన్నికల లోగా 175 నియోజకవర్గాల్లోనూ బూత్ కమిటీలు నియమించాలనే లక్ష్యంతో జనసేన నేతలు పావులు కదుపుతున్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో ఈ బూతు కమిటీలే పార్టీకి కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఈ పరిణామం ఒక విధంగా విపక్షంతోపాటు కూటమిలోని ప్రధాన పార్టీలు అప్రమత్తం అవ్వాల్సిన పరిస్థితులు సూచిస్తున్నాయని వ్యాఖ్యానిస్తున్నారు

## అభివృద్ధి చేస్తున్నారా? స్కామ్ చేస్తున్నారా?

-మొదటిపేజీ తరువాయి

ఆర్థిక అంశాలు సహా అన్ని కీలక పనులు పూర్తి చేసిందని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తయ్యేలా ఈపీసీ ఒప్పందాలు అమలు చేసి, జూన్ 2024 నాటికి 3 పోర్టుల నిర్మాణంలో గణనీయ పురోగతి సాధించిందని వివరించారు.

“రామాయపట్నం పోర్టు సాధించిన గణనీయ పురోగతి వల్లే ఆర్థికాభివృద్ధికి నిదర్శనాలుగా నిలిచిన కొన్ని ప్రాజెక్టుల్లో బీపీసీఎల్ ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ సముదాయం, ఇండోసోల్ సోలార్ గిగా స్థాయి తయారీ కేంద్రం ఉన్నాయి. బీపీసీఎల్ ప్లాంట్ పోర్టుకు సమీపంలోనే 9-12 ఎంఎంటీపీఏ శుద్ధి సామర్థ్యంతో, రూ.లక్ష కోట్లకు పైగా అంచనా పెట్టుబడితో ఏర్పడుతోంది. ముడి చమురును దిగుమతి చేసుకునే పనిలో పోర్టు లోతైన జల సామర్థ్యాన్ని ఇది వినియోగించుకోనుంది.

ఇండోసోల్ కేంద్రాన్ని పూర్తిస్థాయి సమీకృత “క్వార్ట్జ్-టు-మాడ్యూల్” వ్యవస్థగా రూపొందిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు ముడి పదార్థాల దిగుమతి, పూర్తి అయిన సోలార్ మాడ్యూళ్ల ఎగుమతి సమర్థంగా సాగాలంటే లోతైన జలాలు ఉన్న రామాయపట్నం పోర్టు సమీపం అత్యంత కీలకం. జేఎస్‌డబ్ల్యూ స్టీల్ కూడా రామాయపట్నం పోర్టులో 2 బెర్త్‌లను అభివృద్ధి చేస్తోంది. కడప జిల్లాలో నిర్మిస్తున్న సమీకృత ఉక్కు కర్మాగారానికి అవసరమైన ఇనుప ఖనిజం, కోకింగ్ బొగ్గు వంటి భారీ ముడి పదార్థాల నిర్వహణే వీటి ప్రధాన ఉద్దేశం” అని తెలిపారు.

### రాష్ట్ర ఖజానాకు భారీగా నష్టం

ఈ ప్రాజెక్టులన్నీ వేలాది మందికి ఉపాధి కల్పించడంలో, రాష్ట్ర సొంత ఆదాయాలు పెరగడంలో భారీగా దోహదపడుతున్నాయని చెప్పారు. “రామాయపట్నం పోర్టు అభివృద్ధి వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు రావడం, పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయం గణనీయంగా పెరగడం వంటి ఎన్నో ఆర్థిక ప్రయోజనాలు ఉన్నా, టీడీపీ ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఒక్కటే. రామాయపట్నం పోర్టును కుంభకోణంగా మార్చి, టీడీపీ పెద్దలకు నగదు ప్రవాహాలు సృష్టించే మార్గం. ప్రభుత్వం రూ.4,929 కోట్లు ఖర్చు చేస్తున్న పోర్టును, ప్రైవేట్ పక్షాలు కేవలం రూ.1,500 కోట్లు ముందస్తు చెల్లింపుగా ఇచ్చే విధంగా అప్పగిస్తోంది. దీని వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా నష్టం జరుగుతోంది. రూ.3,500 కోట్లకు పైగా అప్పు చెల్లింపుల భారం మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి వస్తోంది. ఇదెక్కడి ఆర్థిక శాస్త్రం చంద్రబాబూ?” అని వైఎస్ జగన్ నిలదీశారు.

## అమరావతి ఓఆర్ఆర్‌లో మరో కోత

-మొదటిపేజీ తరువాయి

వచ్చే వాహనాలకు మరొకటి చొప్పున ఈ సొరంగాలు ఉంటాయి.

వీటిలో ఒకవైపు నాలుగు, మరోవైపు మరో నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి వీలుగా మొత్తం 8 లైన్ల రహదారి ఉండేలా సొరంగాలు ఉండాలని అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఓఆర్?ఆర్? ప్రస్తుతం 6 వరుసలతో నిర్మించనున్నారు. భవిష్యత్‌లో 8 వరుసలుగా విస్తరించినా ఇబ్బంది లేకుండా సొరంగాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. అయితే 8 లైన్ల రహదారులు నిర్మించేలా సొరంగాలు అవసరం లేదని, ఆరు వరుసల రహదారులకు అనుగుణంగా తవ్వితే చాలంటూ ఎన్?హెచ్?ఐ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. గతంలో పంపిన ప్రతిపాదనల్లో మార్పులు చేసి పంపాలని కోరారు. ఇలా చేస్తే ఓఆర్?ఆర్?ను 6 లైన్ల నుంచి 8 వరుసలుగా విస్తరించాలంటే మూడు టన్నెల్స్ వద్ద సాధ్యం కాదు. కొత్త టన్నెల్స్ నిర్మాణ ఖర్చు ఎక్కువవుతుంది. అధికారులు ఇవేవీ పట్టించుకోకుండా ప్రాజెక్ట్ వ్యయం తగ్గింపే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. ఓఆర్ఆర్‌కు తొలుత రూ.38,450 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఆ తర్వాత ఇందులో తెనాలి సమీపంలో ఓఆర్ఆర్ నుంచి చెన్నై- కోల్‌కతా హైవేలో కాజ వద్దకు చేరుకునేలా ఆరు లైన్లతో 17.5 కిలోమీటర్లు నిర్మించాలనుకున్న అనుసంధాన రహదారి - స్పర్ రోడ్ ప్రతిపాదనను తొలగించారు. ఓఆర్ఆర్‌కు ఇరువైపులా రెండేసి వరుసలతో సర్వీస్ రోడ్లు నిర్మించేలా ప్రతిపాదిస్తే ఇందులో బయటి వైపు సర్వీస్ రోడ్‌ను తొలగించి, లోపలి వైపు సర్వీస్ రోడ్‌కే సమ్మతించారు. ఇలాంటి కోతలతో ప్రాజెక్ట్ వ్యయాన్ని రూ.32,000ల కోట్లకు తగ్గించారు.

## వ్యూహం మార్చుకుంటున్న వైసీపీ?
### ఐ ప్యాక్ స్థానంలో కపిల్ సాహు



**విజయవాడ :** 2029 అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న విపక్ష వైసీపీ ‘సరికొత్త వ్యూహం’తో ముందుకు వస్తుందా? అన్న చర్చ జరుగుతోంది. కూటమిలోని మూడు పార్టీలు మళ్లీ కలిసికట్టుగా పోటీ అంటుండటంతో తమ గెలుపునకు సరైన వ్యూహం అవసరమని వైసీపీ గుర్తించిందని చెబుతున్నారు. దీంతో కొత్త రాజకీయ ఎత్తుగడతో ప్రజల ముందుకు రావాలనే ఆలోచనకు ఆ పార్టీ అధిష్టానం వచ్చిందని చెబుతున్నారు. ప్రధానంగా పార్టీకి ఇప్పటివరకు రాజకీయ వ్యూహాలు అందిస్తున్న ‘ఐ-ప్యాక్’ను వదిలించుకోవాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐ ప్యాక్ స్థానంలో తమిళనాడులోని టీవీకే పార్టీకి వ్యూహకర్తగా పనిచేసిన కపిల్ సాహును వ్యూహకర్తగా నియమించుకోవాలని వైసీపీ భావిస్తోందని చెబుతున్నారు. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు వైసీపీ సన్నాహాలు మొదలుపెట్టినట్లేనని అంటున్నారు రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి ఎదుర్కొన్న వైసీపీ మూడేళ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం అనేక వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఇందులో ప్రధానమైనది పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాదయాత్ర ఒకటి అయితే, రెండోది పార్టీకి సరైన ఎన్నికల వ్యూహాలు అందించే బృందంగా భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సలహాలు, సూచనలతో రికార్డు విజయాన్ని సొంతం చేసుకున్న వైసీపీ.. గత ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ బృందంలోని రిషిరాజ్ సింగ్ వ్యూహాలతో బోల్తా కొట్టింది. అయితే ఈ సారి తమిళనాడులో టీవీకే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన కపిల్ సాహు వైపు చూస్తోందని కొద్దిరోజులుగా విస్తృత ప్రచారం జరుగుతోంది.ప్రశాంత్ కిషోర్ బృందానికే చెందిన కపిల్ సాహు ప్రస్తుతం సొంతంగా పనిచేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా డిజిటల్ ప్రచారంలో కపిల్ సాహుకు మంచి గుర్తింపు ఉందని చెబుతున్నారు. తమిళనాడులో టీవీకే పార్టీకి రాజకీయ వ్యూహాలు అందించిన కపిల్ సాహు సైలెంట్ గా టార్గెట్ ను కొట్టడమే హాట్ టాపిక్ అవుతోంది. ఎన్నికలకు ముందు ఎటువంటి అంచనాలు లేని టీవీకేని ఏకంగా ప్రభుత్వంలోకి తీసుకురావడానికి కపిల్ సాహు వ్యూహాలు బాగా పనికొచ్చాయని చెబుతున్నారు. రెండు బలమైన ప్రాంతీయ పార్టీలను మట్టి కరిపించి టీవీకేను ఓటర్లకు చేరువ చేయడంలో కపిల్ సాహు సక్సెస్ అయ్యారని అంటున్నారు. ఇదే అంశం వైసీపీని ఆకర్షిస్తోందని అంటున్నారు. కూటమి పార్టీలు కలిసి వుంటే ఓట్లు చీలడం కష్టమనే అభిప్రాయంతో ఉన్న వైసీపీ.. కూటమికి విరుగుడుగా వ్యూహాలు రచించే సరైన స్ట్రాటజిస్టు కోసం అన్వేషిస్తున్న క్రమంలో కపిల్ సాహు పేరు తెరపైకి వచ్చిందని అంటున్నారు. దీంతో ఆయనతో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. కపిల్ సాహుతో ఒప్పందం కుదిరితే రిషిరాజ్ సింగ్‌కు చెందిన ఐ-ప్యాక్ స్థానంలో కపిల్ సాహు సెల్ఫ్-ఎంప్లాయిడ్ బృందం తెరపైకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. కాగా, వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్నికల వ్యూహకర్తలపైనే ఆధారపడాలా? అన్న ప్రశ్న పార్టీలో విస్తృతంగా వినిపిస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీకి మరమ్మతులు చేయకుండా ఏం చేసినా ఉపయోగం లేదనే వాదన బలంగానే వ్యక్తమవుతోందని చెబుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం..

**ప్రజా దర్బార్‌లో అర్జీలు స్వీకరించిన మంత్రి సవిత పరిష్కారానికి ఆదేశాలు.**






**పెనుకొండ, పెన్ సత్తా, జులై 19:** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పెనుకొండ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు అందజేసిన అర్జీలను మంత్రి సవిత పరిశీలించి, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, అర్జీలను త్వరితగతిన పరిష్కరించి నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి పౌరుడికి పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ప్రజా పాలనకు నిదర్శనమని మంత్రి సవిత పేర్కొన్నారు.

# అనకాపల్లి నుంచి అయోధ్య--కాశీ ఉచిత దివ్య దర్శన యాత్రకు ఘన శ్రీకారం.








- ప్రత్యేక రైలుతో తొలి విడతలో 1,600 మంది భక్తులకు ఉచిత యాత్ర.
- యాత్రను ప్రారంభించిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఎంపీ సి.ఎం. రమేష్.
- ప్రజలకు ఇచ్చిన అయోధ్య--కాశీ ఉచిత దర్శన హామీని నెరవేర్చాం.
- ప్రయాణం, భోజనం, వసతి, వైద్య సేవలు సహా యాత్ర మొత్తం పూర్తిగా ఉచితం.
- ప్రతి భక్తుడికి దశలవారీగా అవకాశం, సెప్టెంబర్‌లో రెండో విడత యాత్ర.
- దేశ చరిత్ర లోనే అత్యధిక పెట్టుబడులు వస్తున్న పార్లమెంట్ నియోజకవర్గంగా అనకాపల్లి.

**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 19**: పార్లమెంట్ ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అయోధ్య – కాశీ ఉచిత దివ్య దర్శన యాత్ర హామీని కార్యరూపం లోకి తీసుకొస్తూ రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ ఆదివారం అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక రైలుకు జెండా ఊపి చారిత్రాత్మక ఉచిత ఆధ్యాత్మిక యాత్రకు శ్రీకారం చుట్టారు. సి.ఎం. రమేష్, శ్రీదేవి దంపతులు, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణ మూర్తి, పంచకర్ల రమేష్ బాబు, కె.ఎస్.ఎన్. రాజు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, కూటమి నాయకులతో కలిసి ప్రత్యేక రైలును ప్రారంభించారు. తొలి విడతలో 1,600 మంది భక్తులు అయోధ్య శ్రీరామ జన్మభూమి, వారణాసి కాశీ విశ్వనాథ స్వామిని దర్శించేందుకు ప్రత్యేక రైలులో బయలుదేరారు. అనకాపల్లి రైల్వే స్టేషన్ మొత్తం జై శ్రీరామ్ "హర హర మహాదేవ్" నినాదాలతో మార్మోగిపోయింది. భారీ సంఖ్యలో భక్తులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని యాత్రికులకు ఘనంగా వీడ్కోలు పలికారు. రైలు బయలుదేరే ముందు ఎంపీ ప్రతి కోచ్‌ను స్వయంగా సందర్శించి యాత్రికులను ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, సౌకర్యాలను పరిశీలించి, ప్రతి యాత్రికుడు సురక్షితంగా దర్శనం పూర్తి చేసుకుని క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. అనంతరం అదే ప్రత్యేక రైలులో యాత్రికులతో కలిసి ఆయన కూడా ప్రయాణం ప్రారంభించి ప్రతి బోగీ లోకి వెళ్లి భక్తులతో ముచ్చటించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సి.ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన అయోధ్య కాశీ ఉచిత దర్శన హామీని నెరవేర్చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కూడా శ్రీరాముడు, కాశీ విశ్వనాథుడి దర్శనం కల్పించాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రయాణం, భోజనం, వసతి, త్రాగునీరు, వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని, ప్రతి కోచ్‌కు ప్రత్యేక ఇన్‌చార్జిలు, వాలంటీర్లు, వైద్య బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధి లోని ప్రతి అర్హ భక్తుడికి దశలవారీగా ఈ అవకాశాన్ని కల్పిస్తామని, రెండో విడత ప్రత్యేక రైలును సెప్టెంబర్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రజల స్పందనను బట్టి భవిష్యత్తులో మరిన్ని ప్రత్యేక రైళ్లను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

అనకాపల్లి అభివృద్ధి పై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాకు రూ.5 లక్షల కోట్లకు పైగా పారిశ్రామిక పెట్టుబడులు సాధించామని పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే ఏ పార్లమెంట్ నియోజకవర్గానికి రాని స్థాయిలో పెట్టుబడులు అనకాపల్లికి వస్తున్నాయని తెలిపారు. అనకాపల్లి అక్షరాల్లోనే కాదు, అభివృద్ధిలో కూడా దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుంది అని అన్నారు. రాబోయే రోజుల్లో అనకాపల్లిని దేశం లోనే ఆదర్శ పార్లమెంట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రైల్వే, రోడ్లు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పన పై మరింత దృష్టి సారిస్తామని చెప్పారు. ఆధ్యాత్మిక సేవతో పాటు అభివృద్ధి కూడా తమ లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక యాత్ర విజయవంతం కావడానికి సహకరించిన ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణ మూర్తి, పంచకర్ల రమేష్ బాబు, కె.ఎస్.ఎన్. రాజు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, కూటమి నాయకులు, రైల్వే అధికారులు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని, అయోధ్య శ్రీరాముడు, కాశీ విశ్వనాథుని ఆశీస్సులు దేశ ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. భక్తులందరూ క్షేమంగా దర్శనం పూర్తి చేసుకుని ఆనందంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

# నాణ్య మైన విద్య మాత్రమే కాదు.. పాఠశాలల పరిశుభ్రత కూడా చాలా ముఖ్యం.

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యం కూడా అదే.**

**స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్.**

**10 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్.**

**టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం.**



**ధర్మవరం, పెన్ సత్తా, జులై 19:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్య మైన విద్యతోపాటు పాఠశాలల పరి శుభ్రత కూడా ముఖ్యమని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యం కూడా అదేనని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణం లోని రైల్వే బాలుర పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి మొక్కలు నాటి, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత అన్నారు. ఇక్కడ తడి, పొడి చెత్తను వేరువేరుగా చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. దానిని పాఠశాల ఆవరణంలో ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల అపరిశుభ్ర వాతావరణం ఉండటమే కాకుండా పిల్లల ఆరోగ్యం పై కూడా ప్రభావం చూపుతాయని అన్నారు. మిగిలిపోయిన ఆహారాన్ని కూడా డ్రైనేజీలో వేయకుండా ప్రత్యేకంగా ఉంచాలన్నారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంటేనే ఒక ఆహ్లాదకర మైన వాతావరణ ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు విద్యార్థులకు అవగాహన కల్పించాలని శ్రీరామ్ సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్.

ధర్మవరం పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం, బత్తలపల్లి మండలాలతో పాటు ధర్మవరం పట్టణానికి చెందిన మొత్తం 10 మందికి 4 లక్షల 17 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఖర్చు చూడటం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిల్లో మౌళిక వసతులు పెంచడమే కాకుండా ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేశారన్నారు. ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రిల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడితే వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటివరకు ధర్మవరం నియోజకవర్గంలో 421 మందికి 2 కోట్ల 70 లక్షల విలువైన చెక్కులను అందజేశారన్నారు. ఇంత పెద్ద ఎత్తున సహాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధర్మవరం నియోజకవర్గ ప్రజల తరఫున శ్రీరామ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం అని శ్రీరామ్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరితో ఓపికగా మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో ప్రధానంగా విద్యుత్, రోడ్లు, డ్రైనేజీలు రెవెన్యూ పరమైన సమస్యలు శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. కొంతమంది పింఛన్లు, రేషన్ కార్డుల కోసం అర్జీలు ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి ఖచ్చిత మైన పరిష్కారం చూపే విధంగా చొరవ తీసుకుంటామని శ్రీరామ్ అన్నారు. త్వరలోనే కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరవుతాయని ఆయన తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని శ్రీరామ్ సూచించారు. స్థానిక నాయకులు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చొరవ చూపాలని సూచించారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను పరామర్శించిన మంత్రి నారా లోకేష్.




**హైదరాబాద్, జులై 19:** ఇటీవల ముంబయిలో కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని డిశ్చార్జి అయి హైదరాబాద్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను విద్య–ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. పవన్ కళ్యాణ్ నివాసానికి వచ్చిన లోకేష్ పవనన్న మీరు త్వరగా కోలుకోవాలి అని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటించాలని, వీలైనంత మేరకు విశ్రాంతి తీసుకోవాలని లోకేష్ సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భుజానికి అయిన గాయం, తలెత్తిన సమస్యలు, జరిగిన శస్త్ర చికిత్స గురించి లోకేష్ అడిగి తెలుసుకున్నారు.

# కూటమి ప్రభుత్వ అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీలో చేరిన 35 వైసీపీ కుటుంబాలు.

**కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సవిత.**




**పెనుకొండ, పెన్ సత్తా, జులై 19:** పెనుకొండ మండలం మునిమడుగు గ్రామానికి చెందిన 35 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అలాగే పెనుకొండ నియోజకవర్గంలో మంత్రి సవిత నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. పెనుకొండ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సవిత సమక్షంలో వారికి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన, అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ఆ అభివృద్ధిని చూసి అన్ని వర్గాల ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి పర్యటనకు భద్రత ఏర్పాట్ల పర్యవేక్షణ ఎస్పీ.

- క్షేత్ర స్థాయిలో భద్రత ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా ఎస్పీ, కలెక్టరు.
- ప్రధాన మంత్రి పర్యటనలో భాగంగా హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పార్కింగ్ స్థలంను పరిశీలించిన జిల్లా ఎస్పీ.



**విజయనగరం, పెన్ సత్తా, జులై 19:**
రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ప్రధాన మంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేపడుతున్నామన్న జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జిల్లాలో భోగాపురం మండలం లోని అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి ఆగస్టు 1 న విచ్చేస్తున్న సందర్భంగా రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో సభా వేదిక, పార్కింగ్,
ప్రజా రవాణా, భద్రత, బందోబస్తు ఏర్పాట్లును జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, జిల్లా కలెక్టరు ఎస్. రామసుందర రెడ్డి సంయుక్తంగా ఆదివారం పరిశీలించారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనలో భాగంగా ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, ప్రజా వేదికను సందర్శించి, నిర్మాణ పనులను, ఏర్పాట్లును పరిశీలించి, సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేసారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల పార్కింగ్ విషయంలో ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘాను పటిష్టం చేస్తున్నామని ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ వివరించారు. ప్రాథమికంగా బందోబస్తును నాలుగు సెక్టార్లుగా విభజించడం జరిగిందని బహిరంగ సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పి.సౌమ్యలత, పి.కిరణ్ కుమార్, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ జనతాపార్టీలో భారీగా చేరికలు





**విశాఖపట్నం, పెన్ సత్తా, జులై 19:** విశాఖజిల్లా పశ్చిమ నియోజకవర్గ పరిధి పారిశ్రామిక ప్రాంతంలో స్థానిక బిజెపి నాయకులు కరకవలస సంతోష్, కుదమ శ్రీనివాస్ ల సంయుక్త ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత భారతీయ జనతాపార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి బిజెపి విశాఖజిల్లా అధ్యక్షులు పరశురామరాజు ముఖ్య అతిధిగా పాల్గొని పార్టీలో చేరినవారిని కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరశురామరాజు మాట్లాడుతూ బారతీయ జనతా పార్టీ అందిస్తున్న సంక్షేమ పాలన దృష్ట్యా ప్రజలు పెద్ద ఎత్తున తమపార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సారద్యంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ జెండాను రెపరెపలాడించేందుకు నేడు పార్టీలో చేరి కండువా కప్పుకున్నావారంతా కృషి చేయాలని తద్వారా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి దేశభవిష్యత్తును మార్చాటానికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా పరశు రామరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పొలిమేర శ్రీనివాసరావు, కరణంరెడ్డి నరసింగరావు, దాడి రమేష్, నాదెండ్ల జ్యోతి, ములకలపల్లి ప్రకాష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల రాకతో స్థానికంగానే ఉద్యోగాలు మంత్రి సవిత.

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.
- సీఎం చంద్రబాబు కృషితో విస్తృతంగా పరిశ్రమల ఏర్పాటు.
- విద్య పూర్తికాగానే నివాసమున్నచోటే ఉపాధి.
- పరిశ్రమల రాకతో నిరుద్యోగ యువత వలసలకు బ్రేక్.
- నీరా యూనిట్ల ఏర్పాటుతో వ్యాపారులుగా గీత కార్మికులు.
- ఈడిగల ఉన్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం.
- ఈడిగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ.







**హిందూపురం, పెన్ సత్తా, జులై 19:** ఉన్నత విద్య పూర్తి కాగానే స్థానికంగానే ఉద్యోగాలు లభించేలా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ బిడ్డలు ఉన్నత స్థానాల్లో ఉండాలన్న సంకల్పంతో సివిల్ సర్వీసెస్, డిఎస్సీ వంటి పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ అందజేస్తున్నామన్నారు. ఈడిగలు, గౌడలను అన్నిరంగాల్లో రాణించేలా సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నీరా యూనిట్లు స్థాపించనున్నారని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో ఆదివారం ఈడిగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. గీత కార్మికుల సంక్షేమానికి ఆది నుంచి సీఎం చంద్రబాబు నాయుడు ప్రాధాన్యమిస్తూ వస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే, మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. మద్యం దుకాణాల లైసెన్స్ ఫీజులో 50 శాతం మేర రాయితీ ఇచ్చారన్నారు. 50 ఏళ్లు దాటిన గీత కార్మికులకు పింఛన్ అందజేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబు దేనన్నారు. గీత కార్మికులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా నీరా యూనిట్లు స్థాపించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు.

నివాసం ఉన్న చోటే ఉద్యోగాలు.

బీసీ బిడ్డలకు ఉన్నత విద్య అందించడంతో పాటు ఉన్నత స్థానాల్లో కూడా నిలవాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం సివిల్ సర్వీసెస్, డీఎస్సీ, గ్రూప్ 2 సహా ఇతర పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత చదువులు చదివి పొట్టచేత పట్టుకుని నిరుద్యోగులు ఉద్యోగాలకు వలసలు వెళ్లే బాధలు తప్పేలా సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. విద్యాభ్యాసం పూర్తి కాగానే, స్థానికంగా ఉద్యోగాలు లభించేటట్లు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పరిశ్రమలు నెలకొల్పుతున్నారని మంత్రి సవిత వెల్లడించారు.

హిందూపురం నందమూరి అడ్డా...

హిందూపురం నియోజక వర్గం నందమూరి వంశీయులకు అడ్డాగా మారిందని మంత్రి సవిత అన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్... నేడు లెజండరీ నటుడు నందమూరి బాలకృష్ణకు హిందూపురం ఆదరిస్తూ వస్తోందన్నారు. హిందూపురం అభివృద్ధి ఎమ్మెల్యే బాలకృష్ణ అవిరళ కృషి చేస్తున్నారన్నారు. నియోజక వర్గంలో పరిశ్రమల స్థాపనతో పాటు మౌలిక సదుపాయలను కూడా పెద్ద ఎత్తున కల్పిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.
టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఈడిగ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు మంత్రి సవిత చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఇంటర్ లో 80 శాతం మార్కులు పైబడిన సాధించిన ఈడిగ విద్యార్థులకు రూ.10 వేలు, 80 శాతం కంటే తక్కువ వచ్చిన విద్యార్థులకు రూ.8 వేల చొప్పున అందజేశారు. ఇంటర్ లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లను మంత్రి సవిత అందజేశారు. టెన్త్ లో 80 శాతం మార్కులు సాధించిన ఈడిగ విద్యార్థులకు రూ.5 వేల చొప్పున అందజేశారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన ముగ్గురు విద్యార్థులకు రూ.15 వేల చొప్పున అందజేశారు. 80 శాతం కంటే తక్కువ వచ్చిన విద్యార్థులకు రూ.3 వేల చొప్పున అందజేశారు. ప్రతిభా పురస్కారాలు అందజేసిన ఈడిగ సామాజిక సంక్షేమ సంఘ ప్రతినిధులను మంత్రి సవిత అభినందించారు. విద్యార్థులు విద్య పట్ల పూర్తి స్థాయి దృష్టి సారించాలని, తల్లిదండ్రుల ఆశలు నెరవేరుస్తూ అనుకున్న లక్ష్యాలకు చేరాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కుమార్ హరికృష్ణ, గోపాల్, మాజీ జడ్పీటీసీ చిన్నప్పయ్య గౌడ్, అధిక సంఖ్యలో ఈడీగ సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

# కొండల్ని కొల్లగొడుతున్న ఎంపీ.

- సీఎం రమేష్ పై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఫైర్.
- ఈనెల 21 న 'ఛలో పంచదార్ల'.
- అక్రమ మైనింగ్ అరాచకాన్ని నిలదీస్తాం
- గుడివాడ అమర్‌నాథ్ ప్రకటన.
- పీఏ పేరుతో సీఎం రమేష్ మైనింగ్ పర్మిషన్.
- యథేచ్ఛగా తన సొంత కంపెనీలకు మట్టి తరలింపు.
- గత రెండు నెలల్లో మైనింగ్‌తో వేల కోట్లు దోపిడి.
- చివరకు పవిత్ర పంచదార్లనూ అపవిత్రం చేశారు.
- ఆ పవిత్ర జలాల్లో ఇప్పుడు బురద నీరు వస్తోంది.
- ఇంకా సింహాచలం కొండను తవ్వేస్తున్నారు.
- విశాఖలోని అన్ని కొండలకు గుండు కొడుతున్నారు.
- మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడి.



**విశాఖపట్నం, పెన్ సత్తా, జులై 19:**
అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలో అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రంగా భావించే పురాతన దివ్యక్షేత్రం ఉమా ధర్మలింగేశ్వర స్వామి ఆలయం వెలసిన పంచదార్ల కొండను ఎంపీ సీఎం రమేష్ కొల్ల గొడుతున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం లోని వైయస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్ తో కలిసి మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్.
గుడివాడ మాట్లాడుతూ పంచదార్ల లో కూటమి నేతలు సాగిస్తున్న అక్రమ మైనింగ్‌ను వ్యతిరేకిస్తూ మంగళవారం (21 వ తేదీ) 'ఛలో పంచదార్ల' చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, స్థానిక జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ సాగిస్తున్న అక్రమ మైనింగ్ ద్వారా వేల కోట్లు దోచుకుంటున్నారని, ఈ వ్యవహారాన్ని ప్రజలు ముందు పెడతామని తెలిపారు.
సీఎం రమేష్ తన పీఏ విజయ్ కుమార్ నాయుడు పేరిట మే నెలలో రెండున్నర హెక్టార్లు లీజుకు ఇప్పించడంతో పాటు, మరి కొందరికి అడ్డగోలుగా పర్మిట్లు ఇచ్చేలా చేశారని గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు. అప్పటి నుంచి పగలు, రాత్రి మైనింగ్ చేస్తూ, వేలాది లారీల్లో గ్రావెల్ తరలిస్తున్నారని, పర్మిట్ తీసుకున్న హద్దులు దాటి అపరిమితంగా తవ్వేస్తున్నారని ఆరోపించారు. భూమికి కిందన 70 అడుగులు మేర, కొండకు 60 నుంచి 70 అడుగుల మేర అడ్డగోలుగా మైనింగ్ సాగించడంతో పవిత్ర పుణ్యక్షేత్ర మైన ధర్మలింగేశ్వర స్వామి వారి పవిత్రతకు దెబ్బ తీశారని, ఇంకా అక్రమ మైనింగ్ వల్ల అక్కడి పంచదార్ల నుంచి పవిత్ర నీటికి బదులు బురద నీరు వస్తోందని చెప్పారు. స్వార్థ ప్రయోజనాల కోసం అలా ఆలయ పవిత్రతను కూటమి నేతలు దెబ్బ తీస్తున్నారని అమర్‌నాథ్ ఆక్షేపించారు. సనాతన ధర్మ పరి రక్షకులు తరలి రావాలి: టీడీపీ కూటమి అధికారం లోకి వచ్చినప్పటి నుంచి గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం పై నిందలు వేయడం, లేనిపోని ఆరోపణలు, అసత్య ప్రచారం తోనే గడిపేస్తోంది. హిందూ ధర్మం, సనాతన ధర్మం పట్ల మా పార్టీకి గౌరవం లేనట్లు అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ, పుణ్యక్షేత్రాలను కూడా పట్టించు కోకుండా, ఆలయాల పవిత్రతను దెబ్బ తీస్తోంది కూటమి నేతలే. అందుకు పంచదార్లతో పాటు, సింహాచలం కొండల యథేచ్ఛ తవ్వకాలే ప్రత్యక్ష ఉదాహరణ. అందుకే సనాతన ధర్మ పరిరక్షకులు, హిందుత్వ వాదులు తరలి రావాలి, విశాఖలో కొండలను కాపాడాలి అని పిలుపునిచ్చారు.
పంచదార్ల కొండ పై మైనింగ్ కోసం ఇచ్చిన అనుమతులు తక్షణమే రద్దు చేయాలి అని అమర్నాథ్ డిమాండ్ చేశారు. ఇంకా ఆ ప్రాంతాన్ని 'నో మైనింగ్ జోన్' గా ప్రకటించాలి. స్థానిక ఎంపీ సీఎం రమేష్ తన పీఏ పేరుతో మైనింగ్ లీజ్ పొంది, తన సొంత సంస్థలకు గ్రావెల్ తరలిస్తున్నారు. ఆయన్ను అనకాపల్లి ఎంపీగా గెలిపించినందున అక్కడ వనరులు దోచుకోవడానికి బ్లాంక్ చెక్ ఇచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు మేం చేస్తోంది రాజకీయ పోరాటం కాదు, దేవుడుని, దేవుని ప్రతిష్టను కాపాడాకునే పోరాటం. అక్కడికి సమీపం లోని పునారావస గ్రామాలు, జగనన్న కాలనీలు ఉన్నాయి. అక్కడ 500 మీటర్ల మేర మైనింగ్‌కు వీలు లేదు. కానీ, అంతకు మించి యథేచ్ఛగా మైనింగ్ చేస్తున్నారు. దీని పై వివిధ శాఖల అధికారులకు మొర పెట్టుకున్నా ప్రయోజనం లేదు. ఈ నెల 21 న, ఛలో పంచదార్ల కార్యక్రమంలో మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కె.కన్నబాబుతో పాటు, పార్టీ ముఖ్య నాయకులంతా పాల్గొంటారని గుడివాడ అమర్‌నాథ్ వివరించారు.


మైనింగ్ అక్రమార్కులకు కళ్లు తెరిపిస్తాం

కరణం ధర్మశ్రీ. దేశం లోనే పవిత్ర మైన, చారిత్రాత్మక మైన దివ్యక్షేత్రం పంచదార్ల. 31 కి.మీ మేర విస్తరించిన ఈ కొండ పాండవుల కొండగా పూర్వీకులు చెబుతుంటారు. పాండవులు అజ్ఞాత వాసం చేసినప్పుడు తలదాచుకున్న పంచదారుల కొండను వారు దాహార్తిని తీర్చడానికి శ్రీకృష్ణ పరమాత్ముడు సృష్టించారని అంటారు. అంత చరిత్ర, పవిత్ర మైన ఆ ప్రదేశంలో కూటమి నేతలు అక్రమ మైనింగ్ చేస్తూ, ఏకంగా కొండకే గుండు కొడుతున్నారు. ఎంపీ సీఎం రమేష్ తన పీఏ పేరుతోనూ, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ లక్ష్మీనరసింహా మినరల్స్ పేరిట మైనింగ్ లీజు ఐదున్నర హెక్టార్లకు తీసుకుని ఇద్దరూ కలిసి వేల కోట్లు దోచుకున్నారు. ఇప్పటికే పంచదార్లలో మూడు దారులు డెడ్ అయిపోయాయి. ఉన్న రెండు దార్ల నుంచి బురద నీరు వస్తోంది. దీని పై పోరాడేందుకు ఛలో పంచదార్ల పిలుపునిచ్చాం అన్నారు. అలా అక్రమ మైనింగ్‌ను ప్రజలకు చూపి కోట్ల కాజేస్తున్న వారికి కళ్లు తెరిపిస్తాం.

పంచదార్ల పై అనకొండల దోపిడి

బొడ్డేటి ప్రసాద్: వైయస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్ మాట్లాడుతూ
పంచదార్ల పుణ్యక్షేత్రంలో కూటమి నేతల అనకొండల దోపిడి జరుగుతోంది. దీని పై స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తుండగా, మేం కూడా అధికారులకు ఫిర్యాదు చేశాం అని తెలిపారు. అయినా అధికారులు ఏ మాత్రం పట్టించు కోవడం లేదు. అందుకే రాష్ట్ర ప్రజలందరికీ బీజేపీ, జనసేన, టీడీపీ నేతల సాగిస్తున్న దోపిడి ని చూపి వారి బండారాన్ని బయటపెడతాం అన్నారు.

# వరాహ లక్ష్మీనరసింహ స్వామి ని దర్శించుకున్న తేజ్ భరత్ దంపతులు.





**సింహాచలం, పెన్ సత్తా, జూలై 19:** విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్డీఏ) కమిషనర్ తేజ్ భరత్ ఆదివారం కుటుంబ సమేతంగా వరాహ లక్ష్మీనరసింహ స్వామి ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఆదేశాల మేరకు సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర రావు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ తేజ్ భరత్ మహిమాన్విత మైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలతో పాటు జ్ఞాపికగా స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

# అక్రమ ఇసుక, మైనింగ్ తవ్వకాల పై కఠిన చర్యలు.

- సమాచారం అందించడానికి కంట్రోల్ రూమ్ నంబర్ల ఏర్పాటు.
- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.

**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై19:** జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలను, చట్టవిరుద్ధ మైన మైనింగ్ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం అత్యంత కఠిన మైన చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా అక్రమార్కులను నిరోధించడానికి ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు.

జిల్లా లోని అన్ని నదులు, వాగులు, వంకలు, ఇరిగేషన్ చెరువులను నీటి పారుదల శాఖ (ఇరిగేషన్) అధికారులు నిరంతరం నిశితంగా పర్యవేక్షించాలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధించాలని స్పష్టం చేశారు. కేవలం చట్టబద్ధ మైన ముందస్తు అనుమతులు, అవసర మైన అధికారిక పత్రాలు ఉన్న చోట మాత్రమే డి-సిల్టింగ్ (పూడికతీత) లేదా ఇసుక వెలికితీత పనులు జరగాలని పేర్కొన్నారు.

ఎక్కడైనా అక్రమ మైనింగ్ లేదా ఇసుక రవాణా కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే, పౌరులు వెంటనే క్రింది హెల్ప్‌లైన్ నంబర్ల ద్వారా జిల్లా యంత్రాంగానికి ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఏడీ మైన్స్ ప్రత్యేక నెంబర్‌తో పాటు, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లను ఏర్పాటు చేశామన్నారు. 08924-225999,
08924-226599, 08924-222888.

అక్రమ మైనింగ్ రహిత జిల్లాగా మార్చేందుకు పౌరులందరూ చురుగ్గా భాగస్వాములు కావాలని, వెంటనే సమాచారం అందించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.




# అనకాపల్లి నుంచి అయోధ్య--కాశీ ఉచిత దివ్య దర్శన యాత్రకు ఘన శ్రీకారం.







- ప్రత్యేక రైలుతో తొలి విడతలో 1,600 మంది భక్తులకు ఉచిత యాత్ర.
- యాత్రను ప్రారంభించిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఎంపీ సి.ఎం. రమేష్.
- ప్రజలకు ఇచ్చిన అయోధ్య--కాశీ ఉచిత దర్శన హామీని నెరవేర్చాం.
- ప్రయాణం, భోజనం, వసతి, వైద్య సేవలు సహా యాత్ర మొత్తం పూర్తిగా ఉచితం.
- ప్రతి భక్తుడికి దశలవారీగా అవకాశం, సెప్టెంబర్‌లో రెండో విడత యాత్ర.
- దేశ చరిత్ర లోనే అత్యధిక పెట్టుబడులు వస్తున్న పార్లమెంట్ నియోజకవర్గంగా అనకాపల్లి.

**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 19:** పార్లమెంట్ ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అయోధ్య - కాశీ ఉచిత దివ్య దర్శన యాత్ర హామీని కార్యరూపం లోకి తీసుకొస్తూ రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ ఆదివారం అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక రైలుకు జెండా ఊపి చారిత్రాత్మక ఉచిత ఆధ్యాత్మిక యాత్రకు శ్రీకారం చుట్టారు. సి.ఎం. రమేష్, శ్రీదేవి దంపతులు, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణ మూర్తి, పంచకర్ల రమేష్ బాబు, కె.ఎస్.ఎన్. రాజు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, కూటమి నాయకులతో కలిసి ప్రత్యేక రైలును ప్రారంభించారు. తొలి విడతలో 1,600 మంది భక్తులు అయోధ్య శ్రీరామ జన్మభూమి, వారణాసి కాశీ విశ్వనాథ స్వామిని దర్శించేందుకు ప్రత్యేక రైలులో బయలుదేరారు. అనకాపల్లి రైల్వే స్టేషన్ మొత్తం జై శ్రీరామ్ "హర హర మహాదేవ్" నినాదాలతో మార్మోగిపోయింది. భారీ సంఖ్యలో భక్తులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని యాత్రికులకు ఘనంగా వీడ్కోలు పలికారు. రైలు బయలుదేరే ముందు ఎంపీ ప్రతి కోచ్‌ను స్వయంగా సందర్శించి యాత్రికులను ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, సౌకర్యాలను పరిశీలించి, ప్రతి యాత్రికుడు సురక్షితంగా దర్శనం పూర్తి చేసుకుని క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. అనంతరం అదే ప్రత్యేక రైలులో యాత్రికులతో కలిసి ఆయన కూడా ప్రయాణం ప్రారంభించి ప్రతి బోగీ లోకి వెళ్లి భక్తులతో ముచ్చటించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సి.ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన అయోధ్య కాశీ ఉచిత దర్శన హామీని నెరవేర్చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కూడా శ్రీరాముడు, కాశీ విశ్వనాథుడి దర్శనం కల్పించాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రయాణం, భోజనం, వసతి, త్రాగునీరు, వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని, ప్రతి కోచ్‌కు ప్రత్యేక ఇన్‌చార్జిలు, వాలంటీర్లు, వైద్య బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధి లోని ప్రతి అర్హ భక్తుడికి దశలవారీగా ఈ అవకాశాన్ని కల్పిస్తామని, రెండో విడత ప్రత్యేక రైలును సెప్టెంబర్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రజల స్పందనను బట్టి భవిష్యత్తులో మరిన్ని ప్రత్యేక రైళ్లను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

అనకాపల్లి అభివృద్ధి పై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాకు రూ.5 లక్షల కోట్లకు పైగా పారిశ్రామిక పెట్టుబడులు సాధించామని పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే ఏ పార్లమెంట్ నియోజకవర్గానికి రాని స్థాయిలో పెట్టుబడులు అనకాపల్లికి వస్తున్నాయని తెలిపారు. అనకాపల్లి అక్షరాల్లోనే కాదు, అభివృద్ధిలో కూడా దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుంది అని అన్నారు. రాబోయే రోజుల్లో అనకాపల్లిని దేశం లోనే ఆదర్శ పార్లమెంట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రైల్వే, రోడ్లు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పన పై మరింత దృష్టి సారిస్తామని చెప్పారు. ఆధ్యాత్మిక సేవతో పాటు అభివృద్ధి కూడా తమ లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక యాత్ర విజయవంతం కావడానికి సహకరించిన ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణ మూర్తి, పంచకర్ల రమేష్ బాబు, కె.ఎస్.ఎన్. రాజు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, కూటమి నాయకులు, రైల్వే అధికారులు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని, అయోధ్య శ్రీరాముడు, కాశీ విశ్వనాథుని ఆశీస్సులు దేశ ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. భక్తులందరూ క్షేమంగా దర్శనం పూర్తి చేసుకుని ఆనందంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.







# ఎస్సీ బాలికల వసతి గృహంలో అభయ అవగాహన కార్యక్రమం.





**పరవాడ, పెన్ సత్తా, జులై 19:** మండల కేంద్రం లోని ఎస్సీ బాలికల వసతి గృహంలో మహిళా భద్రత, సాధికారత లక్ష్యంగా అభయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కరరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు మహిళల భద్రత, చట్టపర మైన హక్కులు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీసు శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ జి.ఎస్.వి. మహాలక్ష్మి విద్యార్థినులకు అభయ యాప్, మహిళల రక్షణ కోసం అందుబాటులో ఉన్న 100, 112, 181 మరియు 1930 హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, సోషల్ మీడియా భద్రత, అలాగే వేధింపులు లేదా ఇబ్బందులు ఎదురైనప్పుడు పోలీసులను సంప్రదించే విధానం పై అవగాహన కల్పించారు.

అదే విధంగా వసతి గృహంలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థినులు తమ సమస్యలు, ఫిర్యాదులు లేదా సూచనలను గోప్యంగా అందులో వేయవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా విద్యార్థినుల సమస్యలను త్వరితగతిన గుర్తించి పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

కార్యక్రమంలో భాగంగా సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థినుల సంక్షేమం కోసం అందజేసిన టవల్స్, బెడ్‌షీట్లు, నైట్‌వేర్, బ్లాంకెట్లు, స్వెటర్లను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కర రావు చేతుల మీదుగా వసతి గృహ వార్డెన్ సుజాత పంపిణీ చేసి విద్యార్థినులకు అందజేశారు.

# విజయనగరం వసతి గృహంలో ఎమ్మెల్యే, సింహాచలం ఈఓ తనిఖీ





**సింహాచలం, పెన్ సత్తా, జూలై 19**: విజయనగరం లోని వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం విద్యార్థుల వసతి గృహాన్ని (హాస్టల్) విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు, సింహాచలం దేవస్థానం ఈఓ జల్లేపల్లి వెంకట్రావు సంయుక్తంగా పరిశీలించారు. భవిష్యత్తు అభివృద్ధి పనులు, కొత్త నిర్మాణాల పురోగతి పై దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) రాంబాబు, ఏఈఓల బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భోజన వసతి, నాణ్యతా ప్రమాణాలు, వంటశాల నిర్వహణ పై ఎమ్మెల్యేతో కలిసి ఈఓ సుదీర్ఘంగా చర్చించారు. నిత్యం 400 నుంచి 500 మంది విద్యార్థులు భోజనం చేస్తున్న ఈ వసతి గృహంలో అత్యంత పరిశుభ్ర మైన, హైజీనిక్ పద్ధతుల్లో వంటలు చేసే విధానాలను పరిశీలించారు. హాస్టల్‌లో మోడ్రన్ కిచెన్ ఏర్పాటు, భోజన పాత్రల శుభ్రతకు డిష్‌వాషర్ యంత్రాల బిగింపు, వాష్‌రూమ్‌ల మరమ్మతులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఈఓ వెంకట్రావు స్థానిక సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

అనంతరం ఎంఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్, మ్యూజిక్ కాలేజ్, సంస్కృత కాలేజ్ ప్రిన్సిపాళ్లతో ఎమ్మెల్యే, ఈఓ ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాల పై చర్చించారు. ఈ తనిఖీలో దేవస్థానం ఏఇఓ పిల్లా శ్రీనివాస్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం.

లారీని ఢీకొట్టిన కారు.. నలుగురు అక్కడికక్కడే దుర్మరణం.






**విశాఖపట్నం, పెన్ సత్తా, జులై 19:** జాతీయ రహదారి పై ఆదివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఆనందపురం - అనకాపల్లి నేషనల్ హైవే పై గండి గుండం సమీపంలో వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి, ముందున్న లారీని బలంగా ఢీ కొట్టింది ఈ భీకర ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడి కక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో కారు డ్రైవర్ కూడా ఉన్నారు. పల్నాడు జిల్లా వినుకొండ నుంచి శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో జరగబోయే ఒక శుభకార్యానికి హాజర య్యేందుకు వీరంతా కారు లో బయలుదేరారు. ప్రమాద సమయంలో కారులో మొత్తం ఐదుగురు ప్రయాణి స్తున్నారు. ప్రమాదం ధాటికి కారు పూర్తిగా నుజ్జునుజ్జ యింది. ?ఎమ్మెల్యే పీఏ పరి స్థితి విషమం, కుమారుడు మృతి. ?పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే పీఏ (పర్సనల్ అసిస్టెంట్) చంద్రశేఖర్ ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం విశాఖ పట్నం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు కాగా ఈ ప్రమాదంలో మరణించిన వారిలో చంద్రశేఖర్ కుమారుడు కూడా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఈ వార్త తెలియడంతో వారి స్వగ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

?ప్రమాదం పై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారులో ఇరుక్కు పోయిన మృతదేహాలను ఎంతో శ్రమించి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. జాతీయ రహదారి పై అతివేగం వల్ల నియంత్రణ కోల్పోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందా? లేక డ్రైవర్ నిద్రమత్తు లోకి జారుకోవడం కారణమా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# రాత్రివేళ నేరాల నియంత్రణకు పోలీసుల ప్రత్యేక చర్యలు





**టూటౌన్ సీఐ జయ నాయక్ సూచన**

**ధర్మవరం,జూలై 19 (పెన్ సత్తా)**ధర్మవరం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రివేళ నేరాల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు టూటౌన్ సీఐ జయానాయక్ తెలిపారు.జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రజల భద్రత,నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.శనివారం రాత్రి రైల్వే స్టేషన్, కొత్తపేట సర్కిల్, శివారు కాలనీల్లో విజిబుల్ పోలీసింగ్,బీట్ గస్తీ, పెట్రోలింగ్‌ను మరింత విస్తృతంగా నిర్వహించినట్లు తెలిపారు.ముఖ్యంగా రైల్వే స్టేషన్,ఆర్టీసీ బస్టాండ్,శివారు కాలనీల్లో నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు.రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులను విచారించి,వారి వద్ద ఉన్న లగేజీ బ్యాగులను పరిశీలించి వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు రాత్రి సమయాల్లో రైల్వే స్టేషన్ పరిసరాల్లో అధికంగా సంచరిస్తున్నారని, వారి ఆధార్ కార్డులను పరిశీలించి వేలిముద్రలు సేకరిస్తున్నట్లు వెల్లడించారు.

కాలనీల్లో నివాసితులు తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,దీంతో దొంగతనాలను అరికట్టడం సులభమవుతుందని ప్రజలకు అవగాహన కల్పించినట్లు సీఐ తెలిపారు.అలాగే టీకే పాయింట్లు,కళ్యాణ మండపాలు,పెట్రోల్ బంకుల యజమానులు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఏటీఎంలు, దేవాలయాల వద్ద కూడా ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్నామని, దేవాలయాల పరిసరాల్లో మరియు స్ట్రీట్ కార్నర్ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని సీఐ జయానాయక్ తెలిపారు.

# మూడు ఇనుప టేబుల్స్ ను అందజేసిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

**ధర్మవరం,జూలై 19 (పెన్ సత్తా)** పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు వారి పాఠశాల ఆవశ్యకతను బట్టి మూడు ఇనుప టేబుల్స్ నూతన లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గవ్వల రాధాకృష్ణ (ఒంటి కొండా)కొత్త శ్రీరాములు, కోశాధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హెడ్మాస్టర్ కు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయ బృందం కూడా లైన్స్ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు,మాజీ కార్యదర్శి నాగేంద్ర, మాజీ అధ్యక్షులు వేణుగోపాలాచార్యులు,మోహన్ దాస్, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# నేటి నుండి జూలై 31వ తేదీ వరకు నిరవధిక పెన్ డౌన్

**ధర్మవరం దస్తావేజు లేఖరులు**

**ధర్మవరం,జూలై 19 (పెన్ సత్తా)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆదేశాల మేరకు ధర్మవరంలోని దస్తావేజులేఖరులు జులై 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు (12 రోజులు) నిరవధిక పెన్డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అధ్యక్షులు కే.జావీద్, కార్యదర్శి జూటూరు మహేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం వారు రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలతో పాటు కచ్చిదారుల స్వంత వ్యవహారమైన దస్తావేజుల తయారీ విధానమును కూడా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలకు అప్పగిస్తూ జారీచేసిన జీవో నెంబర్ 396 ను వ్యతిరేకిస్తూ ఈ పెన్డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.మా సమస్యలు పరిష్కరించేంతవరకు మా పోరాటాలు ఆపమని తెలిపారు. కావున కక్షిదారులు మాతో సహకరించవలసిందిగా వారు కోరారు.సబ్ రిజిస్టర్ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో దస్తావేజు లేఖరులు పాల్గొని ఈ పెన్ డౌన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.



# నేత్ర దానంతో రెండు కుటుంబాల్లో వెలుగులు నింపిన



**నేత్ర దాత సుబ్బ లక్ష్మమ్మ**

**ధర్మవరం,జూలై 19 (పెన్ సత్తా)**నేత్రదానముతో రెండు కుటుంబాల్లో నేత్రదాత సుబ్బ లక్ష్మమ్మ వెలుగులు నింపింది. వివరాలకు వెళితే పట్టణంలోని

మార్కెట్ వీధి కి చెందిన రేపాకుల సుబ్బలక్ష్మమ్మ వయస్సు 79 అనారోగ్యం తో మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న యువర్స్ ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారి అంగీకారం మేరకు అనంతపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డి.వై.కుల్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ వారి టెక్నీషన్ జి.రాఘవేంద్ర గారు కంటి కార్నియా సేకరించడం జరిగింది . నేత్రదానానికి సహకరించిన దాత కుమారులు రేపాకుల సూరి సుధాకర్, కిషోర్,అశోక్,కుమార్తె రేణిగుంట్ల శ్రీదేవికు యువర్స్ ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సీలా నాగేంద్ర,డాక్టర్ సుబ్బారావు,గర్రె రమేష్ బాబు,మాజీ కౌన్సిల్ మెంబర్ కేతా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# లోకకళ్యాణం -- సకాలంలో వర్షాల కోసం భక్తుల అఖండ భజన యజ్ఞం

**యాడికి, జులై 19, (పెన్ సత్తా)**యాడికి మండల కేంద్రంలోని శ్రీశ్రీ లక్ష్మి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానంలో లోక కళ్యాణ అర్థం వర్షం పడాలని ఉద్దేశంతో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు 72 గంటల ఏకధాటిగా భక్తి పాటలతో భజన కార్యక్రమం దిగ్విజయంగా ముగించుకొని నగర సంకీర్తన చేసుకుంటూ యాడికి పురవీధుల్లో ఉన్న అన్ని దేవాలయాలు దర్శించుకుని నారీకేలము పుష్పాలు తాంబూలం సమర్పించి సకల దేవత ఆశీర్వాదంతో వర్షం కోసం వేచి చూస్తున్నా రైతు సోదరులు మండల గ్రామాల ప్రజలు యాడికి భక్త బృందం రైతులుజై చెన్నకేశవ జై జై చెన్నకేశవ అంటూ పురవీధుల గుండా నామస్మరణం చేశారు.



# సామరస్యానికి చిరునామా.. ప్రజల మనిషిగా ఎస్సై రఫీక్ సేవలు మరువలేనివి

- 40 ఏళ్ల సేవా ప్రస్థానం పోలీసు శాఖకు గర్వకారణం
- అడిషనల్ ఎస్పీ మహేష్




**హిందూపురం, జూలై 19 (పెన్ సత్తా):**ఖాకీ యూనిఫాం ధరించి విధులను సమర్థవంతంగా నిర్వర్తించడమే కాకుండా, ఆధ్యాత్మిక చింతన, మానవీయ విలువలు, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన అధికారి ఎస్సై రఫీక్ అని అడిషనల్ ఎస్పీ మహేష్, విశ్రాంత అడిషనల్ ఎస్పీ ఆంతోనప్ప, సీఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం కొనియాడారు. 40 ఏళ్ల పోలీసు సేవను విజయ వంతంగా పూర్తిచేసుకుని ఉద్యోగ విరమణ పొందిన ఎస్సై రఫీక్ సన్మాన సభ ఆదివారం హిందూపురంలోని ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మహేష్ మాట్లాడుతూ రఫీక్ తన ఉద్యోగ జీవితమంతా నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో పనిచేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని అన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ శాంతిభద్రతల పరిరక్షణలో విశేష సేవలందించారని తెలిపారు. విశ్రాంత అడిషనల్ ఎస్పీ ఆంతోనప్ప మాట్లాడుతూ ఎస్సై రఫీక్‌తో తనకు ఎన్నో సంవత్సరాలుగా ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, పోలీసు శాఖలో విధి నిర్వహణతో పాటు సమాజ సేవను సమానంగా ముందుకు తీసుకెళ్లిన అరుదైన అధికారుల్లో రఫీక్ ఒకరని కొనియాడారు. ఖాకీ యూనిఫాం కేవలం చట్టాన్ని అమలు చేయడానికి మాత్రమే కాదని, ప్రజల మనసులను గెలుచుకోవడానికి కూడా ఉపయోగపడాలని తన సేవా కాలమంతా నిరూపించారని అన్నారు. ముఖ్యంగా ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లోకి వెళ్లి ద్వేషం, ప్రతీకార భావాలతో జీవిస్తున్న పలువురు ఫ్యాక్షనిస్టులకు ఆధ్యాత్మిక బోధనలు చేసి, వారి ఆలోచనా విధానంలో మార్పు తీసుకువచ్చి శాంతియుత జీవన విధానం వైపు మళ్లించడం సాధారణ విషయం కాదని అన్నారు. గురువుగారు స్వర్గస్తులైన అనంతరం కల్లూరు వద్ద వారి సమాధిని ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో గంధం ఉత్సవాలను నిర్వహించడమే కాకుండా, అదే వేదికపై సర్వమత సమ్మేళనం నిర్వహిస్తూ హిందూ, ముస్లిం, క్రైస్తవ తదితర అన్ని మతాల పెద్దలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి మతసామరస్యం, సోదరభావం, జాతీయ ఐక్యతకు బాటలు వేసిన వ్యక్తి రఫీక్ అని ప్రశంసించారు. పోలీసు అధికారిగా రఫీక్ చేసిన సేవలు ఎంత గొప్పవో, సమాజంలో మంచి మనిషిగా ఆయన సంపాదించుకున్న గౌరవం అంతకంటే గొప్పది. పదవీ విరమణ అనేది ఉద్యోగానికే తప్ప సేవకు కాదు. ఇకపై కూడా అదే సేవా తపనతో సమాజానికి మార్గదర్శకుడిగా కొనసాగాలని కోరుకుంటున్నాను అని అన్నారు.సీఐ అబ్దుల్ కరీం మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధతతో పాటు ఆధ్యాత్మికత, సేవాభావం, మానవత్వం కలగలిపిన అరుదైన పోలీసు అధికారిగా రఫీక్ నిలిచారని అన్నారు. సహచర పోలీసు సిబ్బందికి, యువ అధికారులకు ఆయన జీవితం ఆదర్శమని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో ఆయన చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ ఉదయ్ కుమార్, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు రామ్మూర్తి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రోషన్ అలీ, అహలే సున్నతుల్ జమాత్ మహబూబ్ దౌలా, ఈ భక్తర్ వలి దర్గా కమిటీ అధ్యక్షులు ముక్తియార్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ మై రోజ్ అహ్మద్, మండి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు జుబేర్ అహ్మద్, వైఎస్సార్‌సీపీ నాయకులు లతీఫ్ సెట్, రవీంద్రనాథ్, శివతో పాటు పలువురు పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొని రఫీక్‌ను ఘనంగా సన్మానించారు.

# బిఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు భూమి పూజ


- పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీ



**అమరాపురం,జూలై 19(పెన్ సత్తా):**:మండల పరిధిలోని వి. అగ్రహారం, గునేహల్లి, అలదపల్లి, కడతదహల్లి గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ టవర్లను ఏర్పాటు చేయడానికి భూమి పూజ కార్యక్రమాన్ని హిందూపురం ఎంపీ పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సేవలను మారుమూల ప్రాంతాలకు విస్తృతంగా అందించాలనే లక్ష్యంతో టవర్లను ఏర్పాటు చేసినట్లు వారుపేర్కొన్నార వి.అగ్రహారం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం గ్రామంలో సమస్యలను తెలుసుకోవడానికి పర్యటించారు. వివన్ నర్సరీ మల్బరీ మొక్కలు ఏర్పాటు సిద్ధం చేస్తున్న మల్బరీ కటింగ్ పరిశీలించి వారు కూడా వాటిని కట్ చేసి రైతులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోబిఎస్ఎన్ఎల్ అధికారి అబ్బాస్, నాయకులుమండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండోఅధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, బిఎస్ఎన్ఎల్ గుత్తేదారుడు రామ్మూర్తి, మాజీ సర్పంచ్ విశ్వేశ్వర,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్, మాజీ సర్పంచ్ ధనుంజయ, పార్లమెంట్ తెలుగు ఉపాధ్యక్షుడు రఘు, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, , డీలర్లు తిప్పేస్వామి, స్టూడియో హనుమంతు, రమేష్, ఉమేష్, బిఎస్ నాగరాజ్, చంద్రశేఖర్ గౌడ్,మాజీ ఎంపీపీ రామిరెడ్డి, దయానంద్, ఉమేష్, కుమార్ స్వామి, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, మాజీ ఎంపిటిసి శివకుమార్ , శివన్న,పంచాయతీ కన్వీనర్ చంద్రనాయక్, పరమేశ్వరప్ప, ఎఫ్ ఏ నాగరాజు, జడ్పిటిసి పి ఆర్ మూర్తి, మాజీ సర్పంచులు పాండురంగప్ప, చంద్రప్ప, ఏంజరప్ప,రామకృష్ణ, ముద్ద రాజు,జనసేన మండల నాయకుడు అనిల్, మాజీ చెరువు సంఘం అధ్యక్షుడు హనుమంతరాయ, మాజీ సర్పంచులు ప్రకాష్ ,హనుమంతరాయ, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాలకు సర్వం సిద్ధం

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి జరగనున్నాయి. ఆగస్టు 13 వరకు కొనసాగనున్న ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం 8 బిల్లులను సిద్ధం చేసింది. ముఖ్యంగా సోమవారమే పార్లమెంట్ ముందుకు రెండు కీలక బిల్లులు రానున్నాయి. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 33 నుంచి 37 కు పెంచుతూ రూపొందించిన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. వందేమాతరం గేయానికి జాతీయగీతం హోదా కల్పిస్తూ రూపొందించిన బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలోనే సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని కేంద్రం కోరింది. మరోవైపు అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం, నీట్ పేపర్ లీకేజీ సహా పలు కీలక అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని విపక్షాలు ప్రకటించాయి. ఈ మేరకు కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష భేటీలో తమ వైఖరిని స్పష్టం చేశాయి. దీంతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వాడీవేడీగా సాగనున్నాయి.



**రాజ్?నాథ్ అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం**

అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో రక్షణ మంత్రి రాజ్ నాథ్ అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సహా 40 రాజకీయ పార్టీలకు చెందిన 58 మంది నాయకులు హాజరయ్యారు. ఈ భేటీలో అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం, నీట్ పేపర్ లీక్, పెట్రోల్‌లో ఈ20 ఇంధన మిశ్రమం వంటి అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. మణిపుర్‌లో పరిస్థితులపైనా చర్చించాలని కోరినట్లు కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ తెలిపారు. సోనమ్ వాంగ్‌చుక్ చేస్తోన్న నిరసనపై కూడా చర్చ జరగాలని సమాజ్‌వాదీ పార్టీ డిమాండ్ చేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాల బలంతోనే అమలు చేయాలని డీఎంకే కోరింది. అటు పార్లమెంట్ ఎంత బాగా పనిచేస్తే దేశానికి అంత ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని అఖిలపక్ష భేటీలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఉభయ సభల్లో విపక్షాల అభిప్రాయాలను వింటామని స్పష్టం చేశారు. విపక్షాలు కూడా తమ వాదనలను వింటారని ఆశిస్తున్నామని కిరణ్ రిజిజు ఆశాభావం వ్యక్తం చేశారు. సానుకూల చర్చల తర్వాత ప్రభుత్వం తీసుకొచ్చే బిల్లులకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఎనిమిది బిల్లుల జాబితా మాత్రమే ఉందని తెలిపారు. అదనంగా మరే బిల్లును ప్రవేశపెట్టాల్సి వచ్చినా ముందుగా బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో చర్చించి, ప్రతిపక్షాలకు సమాచారం ఇచ్చిన తర్వాతే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. జీరో అవర్, ప్రత్యేక ప్రస్తావనలు వంటి అంశాలు సాధారణ పార్లమెంటరీ ప్రక్రియలో భాగమేనని, ప్రతి సభ్యుడికి వాటిపై మాట్లాడే హక్కు ఉంటుందని చెప్పారు.

**వాడీవేడీగా అఖిలపక్ష సమావేశం**

అయితే ఈ అఖిలపక్ష భేటీ వాడీవేడిగా సాగింది. సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, జేఎంఎం, నేషనల్ కాన్ఫరెన్స్, శివసేన (యూబీటీ), ఆమ్‌ఆద్మీ, వామపక్ష పార్టీలు వాకౌట్ చేశాయి. 20 మంది తిరుగుబాటు ఎంపీలకు ఆహ్వానం పంపడంపై టీఎంసీ నిరసన తెలిపింది. తిరుగుబాటు ఎంపీల విలీనానికి స్పీకర్ ఆమోదం తెలపలేదని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా పేర్కొన్నారు. టేబుల్ ఆఫీస్ జాబితాలో టీఎంసీ బలం 28గా ఉందన్నారు. 91వ సవరణ తర్వాత ప్రత్యేక కూటమికి ఆస్కారం లేదని వివరించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకే వాకౌట్ చేశామని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ తెలిపారు. తుది నిర్ణయం తీసుకోకుండా టీఎంసీ సంఖ్యాబలం అంచనా వేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కాసేపటికి విపక్ష ఎంపీలు మళ్లీ సమావేశానికి తిరిగొచ్చారు.

## అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు నిర్వహించే అఖిలపక్ష సమావేశం వివాదంలో చిక్కుకుంది. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన రెబల్ ఎంపీలు ఏర్పాటు చేసిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)కి ఆహ్వానం పంపడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు సమావేశాన్ని బహిష్కరించాయి. గుర్తింపులేని పార్టీని అఖిలపక్ష సమావేశానికి ఎలా పిలిచారని ప్రశ్నించాయి. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగత రాయ్ ఈ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్పీకర్ అధికారిక గుర్తింపు లేని పార్టీకి సమావేశంలో చోటు కల్పించడం సరికాదన్నారు. పార్లమెంట్ అధికారిక వెబ్‌సైట్‌లో ఇప్పటికీ ఆ పార్టీ ఎంపీలు తృణమూల్ సభ్యులుగానే నమోదై ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో వారికి ప్రత్యేక పార్టీ హోదాతో ఆహ్వానం పంపడం అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. తృణమూల్‌కు చెందిన సుమారు 20 మంది రెబల్ ఎంపీలు ఇటీవల నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరారు. అయితే ఆ పార్టీకి ఇంకా అధికారిక గుర్తింపు లభించలేదు. ఈ అంశమే ఇప్పుడు అఖిలపక్ష సమావేశం చుట్టూ రాజకీయ చర్చకు దారి తీసింది. మరోవైపు ఎన్‌సీపీఐ పార్లమెంటరీ పక్ష నేత కాకోలి ఘోష్ దస్తిదార్ స్పందించారు. తమ పార్టీకి అఖిలపక్ష సమావేశంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్‌లో తమ అభిప్రాయాలు వినిపించే అవకాశంగా దీన్ని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి..

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారం రోజుల విదేశీ పర్యటనకు ఆదివారం బయల్దేరారు. తూర్పు ఐరోపాలోని మాల్డోవా, నార్త్ మాసిడోనియా, రొమేనియా దేశాల్లో ఆమె పర్యటించనున్నారు. భారత రాష్ట్రపతి మాల్డోవా, నార్త్ మాసిడోనియాలకు వెళ్లడం ఇదే తొలిసారి కావడం ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యాన్ని ఇచ్చింది. అలాగే, మూడు దశాబ్దాల తర్వాత భారత రాష్ట్రపతి రొమేనియాలో పర్యటించనున్నారు. జులై 19 నుంచి 25 వరకు సాగే ఈ పర్యటనలో భాగంగా మూడు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తారు. వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ, వ్యవసాయం, విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా చర్చలు జరుపుతారు. పర్యటన తొలి అంకంలో మాల్డోవా అధ్యక్షురాలు మైయా సాందు ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటిస్తారు. అనంతరం నార్త్ మాసిడోనియాకు వెళతారు. ఈ రెండు దేశాల్లోని అధ్యక్షులు, పార్లమెంట్ స్పీకర్లతో రాష్ట్రపతి ముర్ము సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ఫోరమ్‌లలో ప్రసంగించడంతో పాటు ప్రవాస భారతీయులతోనూ భేటీ అవుతారు. పర్యటన చివరి అంకంలో భాగంగా జులై 23 నుంచి 25 వరకు రొమేనియాలో పర్యటిస్తారు. ఈ పర్యటనతో ఆయా దేశాలతో భారత సంబంధాలకు కొత్త ఊపు వస్తుందని విదేశాంగ శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది. పెట్టుబడి అవకాశాలను పరిశీలించేందుకు రాష్ట్రపతి వెంట ఉన్నతస్థాయి వ్యాపార ప్రతినిధి బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంటోంది.

# బూతులు, తిట్లు, అసభ్య పదజాలం వాడడం 'అశ్లీలత' కాదు

బూతు మాటలు, దూషణలు, అసభ్య పదజాలం ఉపయోగించినంత మాత్రాన, అవి ఎంత అభ్యంతరకరంగా లేదా సభ్యత లేనివిగా ఉన్నప్పటికీ 'అశ్లీలత' నేరం కిందకు రావని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లోని సెక్షన్? 294 కింద ట్రయల్? కోర్టు తనకు విధించిన శిక్షను హైకోర్టు సమర్థించడాన్ని సవాల్? చేస్తూ ఓ వ్యక్తి సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్? సంజయ్? కరోల్?, జస్టిస్? విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం, "కేవలం తిట్టడం లేదా అసభ్య పదజాలం వాడడం మాత్రమే ఐపీసీ సెక్షన్ 294 కింద అశ్లీలత నేరంగా మారదు" అని పేర్కొంది. "ఒక మాటను అశ్లీలమైనదిగా పరిగణించాలంటే, అది కామ ప్రకోపాన్ని కలిగించేదిగా, కామవాంఛలను రేకెత్తించేదిగా ఉండాలి. దానిని వినే లేదా చూసే వారి మనస్సులను భ్రష్టు పట్టించేలా, చెడగొట్టేలా ఉండాలి. ఈ ప్రమాణాల ప్రకారం పరిశీలిస్తే, ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలన్నీ నిజమేనని పూర్తిగా అంగీకరించినప్పటికీ, ఆ మాటలను అశ్లీలమైనవిగా పరిగణించలేము. ఇలాంటి మాటలు ఎంత దూషణతో కూడినవి, వినడానికి వీలులేనివి లేదా సభ్యత లేనివి అయినప్పటికీ, ఇవి ఐపీసీ సెక్షన్? 294 (బి) పరిధిలోకి రావు" అని సుప్రీంకోర్టు పేర్కొంది. "ఈ బూతు మాటలు, అసభ్య పదజాలం వాడకం వల్ల బహిరంగ ప్రదేశంలో ఇతరులకు, ముఖ్యంగా ఫిర్యాదుదారునికి తీవ్ర అసౌకర్యం లేదా ఇబ్బంది కలిగిందని ఎక్కడా రుజువు కాలేదు. ఈ సెక్షన్‌కు ఇది అత్యంత కీలకమైన నిబంధన. ఇది లేనప్పుడు, ఐపీసీ సెక్షన్ 294 (బి) కింద నేరం జరిగినట్లు పరిగణించలేము" అని ధర్మాసనం స్పష్టం చేసింది.



**కేసు నేపథ్యం**

తమిళనాడులో 2017 ఆగస్టులో ఒక వ్యవసాయ భూమి గురించి వివాదం చెలరేగింది. ఆ సమయంలో పిటిషినర్?కు, అతడి బావమరిదికి మధ్య వాగ్వాదం జరిగింది. రెండు రోజుల తర్వాత, అదే భూమి విషయమై మేనల్లుడితో పిటిషనర్ మళ్లీ గొడవ పడ్డాడు. దీనితో ఆయన బావమరిది జోక్యం చేసుకున్నాడు. కోపంతో పిటిషినర్? తన బావమరిదిని అసభ్య పదజాలంతో, కులం పేరుతో దూషించాడు. దీనితో ట్రయల్ కోర్టు ఐపీసీ సెక్షన్? 294 (బి) అశ్లీలత, సెక్షన్ 326 (తీవ్రంగా గాయపరచడం), 506 (ఐఐ) (క్రిమినల్ బెదిరింపు)తో పాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద దోషిగా తేల్చింది. దీనితో పిటిషనర్? మద్రాస్? హైకోర్టును ఆశ్రయించారు. మద్రాస్? హైకోర్టు ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఆరోపణల నుంచి పిటిషినర్?ను నిర్దోషిగా విడుదల చేసింది. కానీ ఐపీసీ సెక్షన్ల కింద విధించిన శిక్షలను మాత్రం సమర్థించింది. ఈ నేపథ్యంలోనే సదరు పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

**పోక్సో దుర్వినియోగం**

మరో కేసు విచారణ సందర్భంగా, పరస్పరం ప్రేమించుకున్న అమ్మాయి, అబ్బాయి కలిసి వెళ్లిపోకుండా రాష్ట్రం ఎలా అడ్డుకోగలదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. యుక్త వయసులో పరస్పర సమ్మతితో ఏర్పడే ప్రేమ సంబంధాలపై పోక్సో (ఫూజూూ) చట్టం నిబంధనల్ని దుర్వినియోగం చేస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయని సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. పిల్లలపై లైంగిక దాడులు, లైంగిక దోపిడీని అరికట్టేందుకు తీసుకొచ్చిన చట్టాన్ని ప్రతి ప్రేమ వ్యవహారానికి వర్తింపజేయడం సరైనదేనా? అని ప్రశ్నించింది. న్యాయమూర్తులు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం, యుక్తవయస్కుల గోప్యత హక్కులకు సంబంధించిన కేసును సుమోటోగా విచారణ చేస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. 15 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు అత్యంత సున్నితమైన దశ అని, ఈ వయసులో యువతలో సహజంగానే ఆకర్షణలు, భావోద్వేగాలు, ప్రేమ సంబంధాలు ఏర్పడుతుంటాయని కోర్టు వ్యాఖ్యానించింది.

## ఇకపై రామ్, రహీమ్, రాబిన్‌లకు సమాన హక్కులు



ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)తో ఇకపై రామ్, రహీమ్, రాబిన్‌లకు సమాన హక్కులు లభిస్తాయని మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్ కేబినెట్ ఆదివారం యూసీసీ ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. మధ్యప్రదేశ్ కేబినెట్ ఉమ్మడి పౌర స్మృతి బిల్లు, 2026కు ఏకగ్రీవంగా, హృదయపూర్వకంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా నా కేబినెట్ సహచరులకు, మీ అందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను. రాజ్యాంగబద్ధమైన సమానత్వానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ బిల్లు చారిత్రక భారతీయ సంస్కృతికి, విలువలకు కట్టుబడి ఉంది. జులై 20 నుంచి ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల్లో ఈ యూసీసీ బిల్లును ప్రవేశపెడతాం."

**ప్రజల మద్దతుతోనే!**

ఉమ్మడి పౌర స్మృతికి ప్రజల నుంచి భారీ మద్దతు లభిస్తోందని, రాష్ట్ర జనాభాలో 93 శాతం కంటే ఎక్కువ మంది ఈ చట్టానికి మద్దతు ఇస్తున్నారని సీఎం మోహన్ యాదవ్ అన్నారు. ముస్లిం సమాజం నుంచి వచ్చిన ఫీడ్?బ్యాక్?కు సంబంధించిన డేటాను ప్రస్తావిస్తూ, ఆ సమాజంలోని మెజారిటీ మహిళలు ఈ యూసీసీ చట్టానికి అనుకూలంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. "మా డేటా ప్రకారం, 80 శాతం మంది ముస్లిం మహిళలు, 40 శాతం ముస్లిం పురుషులు ఒకే విధమైన ఉమ్మడి చట్టం ఉండాలని విశ్వసిస్తున్నారు. మాకు 3 కోట్ల సందేశాలు (ూమీూ) వచ్చాయి. మేము ప్రింట్?, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా కూడా ప్రజాభిప్రాయాన్ని సేకరించాం. నేను స్వయంగా వివిధ ర్యాలీలు, సభల ద్వారా ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలను కోరాను. ఏప్రిల్? 24న ఒక ఏడుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అందరి నుంచి సూచనలను ఆహ్వానించాం. యూసీసీ ఇప్పటికే అమలులో ఉన్న రాష్ట్రాలపై కూడా మేము అధ్యయనం చేశాం. మాకు మొత్తం 9.58 లక్షల సూచనలు వచ్చాయి. రాష్ట్రంలోని 93.54 శాతం మంది ప్రజలు ఈ చట్టానికి మద్దతు ఇచ్చారు" అని సీఎం మోహన్ యాదవ్ అన్నారు. సమాజంలోని వివక్షను తొలగించడానికి, అన్ని వర్గాలను ఒకే చట్టపరమైన ఛత్రం కిందికి తీసుకురావడానికి ఈ యూసీసీ చట్టాన్ని రూపొందించినట్లు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ స్పష్టం చేశారు. "సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు లభించేలా చూస్తామని మేము సంకల్పం తీసుకున్నాం. అది రామ్ అయినా, రహీమ్ అయినా, రవీందర్ అయినా, రాబిన్ అయినా- ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలి" అని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పేర్కొన్నారు.

కాంగ్రెస్?పై విమర్శలు

"కమిటీ ముందు బీజేపీ, ఆమ్? ఆద్మీ పార్టీ, వామపక్ష పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి. కానీ ప్రతి అంశాన్ని హిందూ-ముస్లిం, ఓటు బ్యాంకు రాజకీయాల కోణంలో చూసే కాంగ్రెస్ మాత్రం తన అభిప్రాయాలు చెప్పకుండా దూరంగా ఉంది" అని ముఖ్యమంత్రి విమర్శించారు. వివాహం, సహజీవనం, దత్తత, సరోగసీ, ఏఆర్?టీ ద్వారా జన్మించిన పిల్లలందరికీ ఈ చట్టం సమాన చట్టపరమైన హోదాను కల్పిస్తుందని యాదవ్? పేర్కొన్నారు.

గిరిజనులకు మినహాయింపు

మధ్యప్రదేశ్?లో యూసీసీ ముసాయిదాను రూపొందించడానికి ప్రభుత్వం నియమించిన కమిటీకి సుప్రీంకోర్టు రిటైర్డ్? జడ్జి జస్టిస్? రంజనా ప్రకాశ్? దేశాయ్ నేతృత్వం వహించారు. ఈ కమిటీ ఇటీవల ముఖ్యమంత్రికి తన నివేదికను సమర్పించింది. షెడ్యూల్? తెగలను (ఆదివాసీలను) దీని పరిధి నుంచి మినహాయించాలని ఈ నివేదిక సిఫారసు చేసింది. దీనితో ఈ ఉమ్మడి పౌర స్మృతి ముసాయిదా బిల్లులో గిరిజన వర్గాన్ని మినహాయించారు. ఈ ప్రతిపాదిత బిల్లులో వివాహం, విడాకులు, భరణం, వారసత్వం, సహజీవనం, దత్తత, వారసత్వం వంటి పలు అంశాలను చేర్చారు. ఈ బిల్లు ప్రకారం, ఇకపై వివాహ నమోదు తప్పనిసరి. పురుషులకు వివాహ వయస్సు 21 ఏళ్లు, మహిళలకు 18 ఏళ్లు నిండాలి. మహిళా సాధికారత, సామాజిక సామరస్యం, జాతీయ ఐక్యతను బలోపేతం చేసే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ బిల్లుకు, రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని అన్ని పార్టీలకు సీఎం పిలుపునిచ్చారు.

# నాగాలాండ్‌లో కొండచరియలు విరిగిపడి 8మంది మృతి

నైరుతి రుతపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో దేశవ్యాప్తంగా సుమారు 30 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. రాబోయే వారం రోజు పాటు ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. భారీ వర్షాలకు ఈశాన్య రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయి. నాగాలాండ్ మోన్ జిల్లాలో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడి 8 మంది మృతి చెందారు. డజన్ల కొద్ది గల్లంతయ్యారు. పది నుంచి పదిహేను ఇళు దెబ్బతినగా శిథిలాల కింద మరింత మంది ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు రెస్క్యూ సిబ్బంది సహాయ చర్యలను ముమ్మరం చేశాయి. నీటి ఉధృతి ఎక్కువగా ఉండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నట్లు తెలుస్తోంది. భారీ వర్షాల కారణంగా అసోం గువాహటిలోని ఖార్ఘులి ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. కొండ పైభాగంలో ఉన్న ఓ రక్షణ గోడ ఒక్కసారిగా కుప్పకూలింది. పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. పశ్చిమ బెంగాల్‌లో కూడా రాబోయే రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. డార్జిలింగ్, కాలింపాంగ్, జల్‌పాయ్‌గుడీ , అలీపుర్‌దువార్, కూచ్ బెహార్ జిల్లాల్లో తీస్తా, తోర్సా, జల్దఖా, రైడక్ నదుల నీటిమట్టాలు ప్రమాదకరంగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.

హిమాచల్‌ప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని శిమ్లా వాతావరణ కేంద్రం 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. దీంతో అన్ని ప్రభుత్వ శాఖలు అప్రమత్తమయ్యాయి. వాతావరణ కేంద్రం చంబా, కాంగ్రా, మండి, సిర్మౌర్, కులు జిల్లాలకు రెడ్ అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. శనివారం సాయంత్రం నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. ధర్మశాలలో అత్యధికంగా 82.2 మి.మీ వర్షపాతం నమోదైంది. వాతావరణ శాఖ లెక్కల ప్రకారం, ఒక రోజులో 115.6 నుంచి 204.5 మి.మీ మధ్య కురిసే వర్షాన్ని 'చాలా భారీ వర్షం'గా, 204.5 మి.మీ కంటే ఎక్కువ కురిసే వర్షాన్ని 'అత్యంత భారీ వర్షం'గా పరిగణిస్తారు. ప్రజలు అనవసర ప్రయాణాలను నివారించాలని, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని అధికారులు కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే రాష్ట్ర అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ 1070 లేదా జిల్లా అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ 1077 ను సంప్రదించాల్సిందిగా అధికారులు కోరారు. ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. హరిద్వార్ జిల్లాలో పిడుగులు పడి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఎడతెరిపి లేని వానలు, కొండచరియలు విరిగిపడిన వంటి ఘటనలతో రాష్ట్రవ్యాప్తంగా 84 రహదారులు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. కుంభవృష్టి వర్షాలకు రిస్పానా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఫలితంగా దాలన్‌వాలా సహా పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. రానున్న కొన్ని రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఉత్తరాఖండ్‌లోని 10 జిల్లాలకు అధికార యంత్రాంగం రెడ్, ఆరెంజ్ అలెర్ట్‌లు జారీ చేసింది. అటు జమ్మూ కాశ్మీర్‌లో భారీ వర్షాలు పెను విషాదాన్ని నింపాయి. సరిహద్దు జిల్లాలైన పూంచ్, రాజౌరీలో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో 17 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. వరదల్లో చిక్కుకున్న పలువురిని రెస్క్యూ సిబ్బంది సురక్షితంగా రక్షించారు. ఆకస్మిక వరదలకు ఇళ్లు, కార్లు, రహదారులు దెబ్బతిన్నాయి. భారీ వర్షాలకు చినాబ్ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీగా వరద వచ్చి చేరుతుండటంతో సలాల్ డ్యామ్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. డ్యామ్ నుంచి చినాబ్ నది పరవళ్లు తొక్కుతూ దిగువకు ప్రవహిస్తోంది. జమ్మూకశ్మీర్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల దృష్ట్యా సీఎం ఒమర్ అబ్దుల్లా తన దిల్లీ పర్యటనను రద్దు చేసుకున్నారు. వరద ప్రభావిత జిల్లాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పహల్గామ్, బల్తాల్ మార్గాల్లో అమర్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. అమర్‌నాథ్ యాత్ర అకస్మాత్తుగా నిలిచిపోవడంతో ప్రధాన రహదారుల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. బల్తాల్, నున్వాన్, చందన్‌వాడి బేస్ క్యాంపులతో పాటు జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ నుంచి భక్తులు ముందుకు వెళ్లకుండా నిషేధం విధించారు. ప్రతికూల వాతావరణం కారణంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మాతా వైష్ణోదేవి యాత్రను కూడా అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.

# ఇంగ్లండ్ తీన్‌మార్..
# ఫ్రాన్స్‌కు తప్పని నిరాశ

**ఇంగ్లిష్ టీమ్‌దే మూడో స్థానం**

**సకా హ్యాట్రిక్**




మయామి గార్డెన్స్ (యూఎస్): రెండోసారి సాకర్ ప్రపంచకప్ నెగ్గాలన్న కలను నెరవేర్చుకోలేకపోయిన ఇంగ్లండ్ ఈ టోర్నీని విజయంతో ముగించింది. టోర్నీ ఫేవరెట్లలో ఒకటిగా నిలిచినా సెమీస్‌లో అర్జెంటీనా చేతిలో ఓడిన ఆ జట్టు మూడో స్థానం కోసం జరిగిన 'బ్రాంజ్ ఫైనల్' పోరులో గత ఎడిషన్ రన్నరప్ ఫ్రాన్స్‌ను చిత్తుచేసింది. ఆదివారం తెల్లవారుజామున గోల్స్ వర్షంతో తడిసి ముద్దయిన మయామి స్టేడియంలో ఇంగ్లండ్.. 6-4తో ఎంబాపె సేనపై రికార్డు విజయాన్ని సాధించింది. 'త్రీ లయన్స్' స్ట్రైకర్ బుకాయొ సకా (37వ, 45o1వ, 87వ నిమిషాల్లో) హ్యాట్రిక్ గోల్స్‌తో విజృంభించగా డెక్లాన్ రైస్ (3వ), ఎజ్రి కొన్సా (18వ), జూడ్ బెల్లింగ్‌హామ్ (90o8వ) తలా ఒకసారి బంతిని నెట్‌లోకి పంపారు. ఇక ఫ్రాన్స్ స్టార్ కిలియన్ ఎంబాపె (48వ, 66వ) మరోసారి డబుల్ ధమాకాతో వరల్డ్‌కప్‌లో రికార్డు గోల్స్ నమోదుచేసినా 'లెస్ బ్లూస్'కు పరాభవం తప్పలేదు. బ్రాడ్లీ బార్కోలా (54వ), ఉస్మాన్ డెంబెలె (90o6వ) ఇంగ్లండ్ ఆధిక్యాన్ని తగ్గించారు.

**గోల్స్ వర్షం..**

ఆట ఆరంభమై ప్రేక్షకులింకా పూర్తిస్థాయిలో తమ సీట్లలోకి రాకముందే ఇంగ్లండ్ గోల్స్ ఖాతా తెరిచింది. ఫస్టాఫ్ అంతా త్రీ లయన్స్‌దే హవా. టోర్నీ ఆసాంతం ప్రత్యర్థి జట్లకు గోల్స్ ఇవ్వకుండా అడ్డుకున్న ఫ్రాన్స్ రక్షణశ్రేణిని ఈ మ్యాచ్‌లో వాళు ఆటాడుకున్నారు. రెగ్యులర్ కెప్టెన్ హ్యారీ కేన్ బెంచ్‌కే పరిమితమవగా తాత్కాలిక సారథిగా వచ్చిన రైస్.. దాదాపు హాఫ్ పిచ్‌లో బంతినందుకుని ప్రత్యర్థి డిఫెన్స్‌ను ఛేదించుకుంటూ బాక్స్ వెలుపలి నుంచే బాల్‌ను నెట్‌లోకి తన్నేశాడు. తొలి గోల్ కొట్టిన జోష్‌లో ఉన్న యూకేకు ఈ అర్సెనల్ మిడ్‌ఫీల్డర్ సూపర్ అసిస్ట్‌తో రెండో గోల్‌లో సాయపడ్డాడు. రైస్ చేసిన కార్నర్ కిక్‌ను కొన్సా హెడర్‌తో గోల్ కొట్టి తన జట్టుకు 2-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత సకా మ్యాజిక్ మొ దలైంది. రష్‌ఫోర్డ్ గోల్ కొట్టే య త్నంలో ఫ్రాన్స్ గోల్‌కీపర్ మైగ్నన్‌తో పాటు ఆ జ ట్టు డిఫెండర్లు అతడిని నిలువరించినా సకా మెరుపు వేగంతో బంతిని వలలోకి నెట్టేశాడు. అదే ఊపులో ఫస్టాఫ్ స్టాపేజ్ టైమ్‌లోనూ గోల్ చేయడంతో తొలి అర్ధభాగంలోనే ఇంగ్లండ్ 4-0తో బ్రేక్‌కు వెళ్లింది. 1930 తర్వాత ఒక మ్యాచ్‌లో బ్రేక్‌కు ముందు 0-4తో ఉండటం ఫ్రాన్స్‌కు ఇదే ప్రథమం.

**పుంజుకున్న ఫ్రాన్స్**

ఫస్టాఫ్‌లో తేలిపోయిన ఫ్రాన్స్.. 1958లో బ్రెజిల్ చేతిలో ఓటమి (5-2తో) తర్వాత ఈ టోర్నీలో అతిపెద్ద అపజయం తప్పదా? అని ఆ జట్టు అభిమానులు ఆందోళనపడుతున్న వేళ రెండో అర్ధభాగంలో ఎంబాపె సేన అనూహ్యంగా పుంజుకుంది. 48వ నిమిషంలో కెప్టెన్ ఎంబాపె చేసిన రికార్డు (ఈ టోర్నీలో 21వ గోల్‌తో మెస్సీని అధిగమించాడు)గోల్‌తో ఆ జట్టు ఖాతా తెరిచింది. ఆ తర్వాత ఆరు నిమిషాలకే బార్కోలా.. ఇంగ్లండ్ గోల్‌కీపర్ డీన్ హెండర్‌సెన్‌ను బోల్తా కొట్టిస్తూ గోల్ సాధించాడు. బంతిపై పట్టు దక్కించుకున్న ఫ్రాన్స్‌కు.. 66వ నిమిషంలో ఎంబాపె వరల్డ్‌కప్‌లో 10వ గోల్ (మొత్తంగా 22వది)తో ఇంగ్లండ్ ఆధిక్యాన్ని 4-3కు తగ్గించాడు. అయితే ఫస్టాఫ్‌లో రెండు గోల్స్ చేసిన సకా.. 87వ నిమిషంలో తమకు దక్కిన పెనాల్టీని సద్వినియోగం చేసుకుని హ్యాట్రిక్ గోల్‌ను పూర్తిచేశాడు. ఇక ఇంజూరీ టైమ్‌లో డెంబెలె గోల్‌తో ఆటలో ఉత్కంఠ రేగినా ఆట ముగుస్తుందనగా ఇంగ్లండ్ స్టార్ బెల్లింగ్‌హామ్ చేసిన గోల్‌తో ఆ జట్టు విజయం పూర్తైంది.

**ఎంబాపె రికార్డుల వేట**

ఈ మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ఎంబాపె టోర్నీలో తన గోల్స్ సంఖ్యను 10కు పెంచుకుని గోల్డెన్ బూట్ రేసులో మెస్సీ (8)ని వెనక్కినెట్టాడు. ఖతార్ ఎడిషన్‌లోనూ ఈ ఘనత సాధించిన ఎంబాపె.. ఈ టోర్నీ చరిత్రలో అత్యధిక గోల్స్ (22) కొట్టిన ఆటగాడిగానూ రికార్డు పుటల్లోకి ప్రవేశించాడు. ఒక టోర్నీలో అత్యధిక గోల్స్ చేసినవారిలో ఎంబాపె.. తన దేశానికే చెందిన జస్ట్ ఫౌంటెన్ (1958లో 13), హంగేరి ఆటగాడు సాండొర్ కొక్సిస్ (1954లో 11) తర్వాతి స్థానాల్లో నిలిచాడు. 1966లో విజేతగా నిలిచిన ఇంగ్లండ్.. మూడో స్థానంతో కాంస్యం నెగ్గడం ఇదే మొదటిసారి.

ఫిఫా సెమీస్‌లో అత్యధిక గోల్స్ నమోదైన మ్యాచ్ ఇదే. గతంలో ఫ్రాన్స్ 6-3తో (1958లో) జర్మనీని ఓడించడమే ఇప్పటిదాకా రికార్డు.

వరల్డ్‌కప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో హ్యాట్రిక్ కొట్టినవారిలో సర్ జెఫ్ హర్స్ (1966 ఫైనల్‌లో) తర్వాత రెండో ప్లేయర్ సకా.

టోర్నీలో బెల్లింగ్‌హామ్ చేసిన గోల్స్. ఒక ప్రపంచకప్‌లో అత్యధిక గోల్స్ చేసిన ఇంగ్లండ్ ఆటగాడిగా అతడు రికార్డులకెక్కాడు.

## స్పోర్ట్స్

### శాన్వికి రెండు స్వర్ణాలు



తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ యంగ్ షట్లర్ నిమ్మ శాన్వి రెడ్డి డబుల్ గోల్డ్ మెడల్స్‌తో సత్తా చాటింది. గర్ల్స్ అండర్15 సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో చాంపియన్‌గా నిలిచింది. +వశీస్త్రతీఖజూష్ట్రఆఎ =వటవతీవఅషెవ హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన సింగిల్స్ ఫైనల్లో రెండో సీడ్ శాన్వి 15-12, 12-15, 15-12తో కోరుకొండ ల్యోషాపై విజయం సాధించింది. డబుల్స్‌లో శాన్వి-ల్యోషా జోడీ 15-11, 9-15, 15-10తో టాప్ సీడ్ అభా జాదవ్-దియా ఆనంద్ ద్వయంను ఓడించి టైటిల్ సొంతం చేసుకుంది. దీంతో పాటు బెంగళూరులో జరిగే నేషనల్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌ను కూడా శాన్వి ఎంపికైంది.

## రన్నరప్ రిత్విక్



తెలంగాణ గ్రాండ్ మాస్టర్ రాజా రిత్విక్ అంతర్జాతీయ వేదికపై మరోసారి మెరిశాడు. ఫ్రాన్స్‌లోని మెనూయిర్స్‌లో జరిగిన ప్రతిష్టాత్మక మెనూయిర్స్ ఇంటర్నేషనల్ చెస్ చాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచి రజత పతకం సొంతం చేసుకున్నాడు. చివరి, తొమ్మిదో రౌండ్‌లో నల్లపావులతో ఆడిన తెలంగాణ కుర్రాడు తన కంటే ఎక్కువ రేటింగ్ ఉన్న ఫ్రాన్స్ గ్రాండ్‌మాస్టర్ లగార్డే మాక్సిమ్‌పై సంచలన విజయం సాధించాడు. మొత్తం 9 రౌండ్లలో 5 విజయాలు, 4 డ్రాలతో 7.0 పా యింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు. భారత్‌కే చెందిన జీఎం రోహిత్ కృష్ణ కూడా ఏడు పా యింట్లు నెగ్గడంతోవిజేతను తేల్చేందుకు టై బ్రేక్‌ను లెక్కించారు. రోహిత్ కృష్ణ మెరుగైన టై బ్రేక్ స్కోరు (43) ఆధారంగా స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, రిత్విక్ (41.5) రజతం అందుకున్నాడు. ఫ్రాన్స్‌కు చెందిన జీఎం ఒమేల్జా ఆర్టెమ్ 6.5 పాయింట్లతో కాంస్య పతకం ఖాతాలో వేసుకున్నాడు.



సీరత్ కపూర్ సిల్క్ చీరలో టైమ్‌లెస్ గాంభీర్యంతో స్టన్ చేసింది

# చరణ్ 'పెద్ది'.. మేకర్స్ నిర్ణయం కలిసొచ్చినట్లుందే..



థియేటర్లలో మంచి విజయాన్ని అందుకున్న సినిమాలు ఓటీటీలో కూడా అదే రేంజ్ రెస్పాన్స్ ను అందుకోవడం రేర్. అయితే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన పెద్ది విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. థియేట్రికల్ రన్ ముగిసిన తర్వాత నెట్ ఫ్లిక్స్ లోకి వచ్చిన ఆ సినిమా, అక్కడ కూడా మంచి వ్యూయర్ షిప్ తో దూసుకెళ్తోంది. ముఖ్యంగా ఓటీటీ కోసం కొన్ని కొత్త సీన్స్ యాడ్ చేయాలన్న మేకర్స్ నిర్ణయం సినిమాకు అట్రాక్షన్ గా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన ఆ స్పోర్ట్స్ యాక్షన్ ఎంటర్టైనర్ థియేటర్లలో ఇప్పటికే భారీ వసూళ్లు సాధించి విజయాన్ని నమోదు చేసింది. ఆ సక్సెస్ కు కొనసాగింపుగా జూలై 9 నుంచి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ ప్రారంభమైన తర్వాత కూడా సినిమాకు మంచి రెస్పాన్స్ లభిస్తోంది. థియేటర్లలో చూసిన ప్రేక్షకులే మరోసారి ఓటీటీలో సినిమా చూడటం విశేషంగా మారింది.దీనికి ప్రధాన కారణంగా ఓటీటీ వెర్షన్ లో యాడ్ చేసిన ఎక్స్ ట్రా సీన్స్ అని తెలుస్తోంది. థియేటర్లలో లేని కొన్ని ఎమోషనల్, డ్రామాటిక్ మూమెంట్స్ ను ఓటీటీ కట్ లో చేర్చడంతో ఇప్పటికే సినిమా చూసిన వారిలో కూడా మళ్లీ ఆసక్తి పెరిగింది. అదే సమయంలో థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు కూడా ఇప్పుడు ఆ సినిమాను పెద్ద ఎత్తున చూస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా పెద్దిపై పాజిటివ్ రెస్పాన్స్ కనిపిస్తోంది.ముఖ్యంగా రామ్ చరణ్ నటన, పాత్రలోని భావోద్వేగాలు, యాక్షన్ సన్నివేశాలపై మళ్లీ ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కథను దర్శకుడు మలిచిన తీరు, ఓటీటీ వెర్షన్ లో కనిపించిన కొత్త సీన్స్ సినిమాపై చర్చను మరింత పెంచాయి. డిజిటల్ ప్లాట్ ఫామ్ లో తొలి వారంలోనే పెద్దికి సుమారు 1.9 మిలియన్ వ్యూస్ వచ్చినట్లు సమాచారం. అదే సమయంలో భారత్ లో నెట్ ఫ్లిక్స్ ట్రెండింగ్ జాబితాలో టాప్ 10లో ఉండడం విశేషం.

మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. ప్రస్తుతం పెద్ది మూవీ సౌత్ లాంగ్వేజ్ లో మాత్రమే అందుబాటులో ఉండగా, హిందీ వెర్షన్ విడుదల కావాల్సి ఉంది. హిందీ వెర్షన్ స్ట్రీమింగ్ ప్రారంభమైన తర్వాత వ్యూయర్ షిప్ మరింత పెరిగే అవకాశముందని అంచనాలు వెలువడుతున్నాయి. సినిమా థియేటర్లలో విజయవంతమైతే ఓటీటీలో కూడా అదే కట్ విడుదల చేయడం కామన్. కానీ పెద్ది విషయంలో మాత్రం ప్రేక్షకులకు కొత్త ఎక్స్పీరియన్స్ కలిగించేలా కొత్త సీన్స్ యాడ్ చేయడం మేకర్స్ తీసుకున్న తెలివైన నిర్ణయంగా కనిపిస్తోంది.అదే ఇప్పుడు మరోసారి సినిమాపై ఆసక్తిని పెంచి, డిజిటల్ ప్లాట్ ఫామ్ పై కూడా మంచి రిజల్ట్స్ తీసుకొస్తోంది. ఇప్పటికే థియేటర్లలో సత్తా చాటిన పెద్ది.. ఇప్పుడు ఓటీటీలోనూ అదే జోరును కొనసాగిస్తోంది. రానున్న వారాల్లో ఆ సినిమా వ్యూయర్ షిప్ మరింత పెరిగి కొత్త రికార్డులు సృష్టిస్తుందా? లేదా అనే ఆసక్తి సినీ ప్రియుల్లో నెలకొంది. ప్రస్తుతం ట్రెండ్ చూస్తే.. మేకర్స్ తీసుకున్న చిన్న నిర్ణయం సినిమాకు మరో విజయాన్ని అందించినట్లే కనిపిస్తోంది.



సాక్షి మాలిక్ అద్భుతమైన గ్లామరస్ లుక్‌లో తలదాచుకుంది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com